


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 206, పేజీలు - 09

శుక్రవారం, అక్టోబర్ 27, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# బీఆర్ఎస్ కాంగ్రెస్




**- బీఆర్ఎస్ ముఖ్య నేతలపై కాంగ్రెస్ సీనియర్ నేతలు పోటీ**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ కాంగ్రెస్ అగ్రనేతలు బీఆర్ఎస్ అగ్రనేతలపై పోటీ చేసేందుకు రెడీ అవుతున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లపై రేవంత్, ఉత్తమ్, కోమటిరెడ్డిలను నిలబెట్టాలని ఆలోచన చేస్తున్నట్లుగా చెబుతున్నారు. రెండో జాబితాలో ఇదే హైలెట్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ రెండు చోట్ల పోటీ చేస్తున్నారు. గజ్వేల్‌లో ఆయనపై బీజేపీ తరపున ఈటల పోటీ చేస్తున్నారు. కామారెడ్డిలో రేవంత్ రెడ్డిని నిలబెట్టాలనే ఆలోచన కాంగ్రెస్ హైకమాండ్ చేస్తోంది.

### కామారెడ్డి నుంచి రేవంత్ పోటీకి హైకమాండ్ గ్రీన్ సిగ్నల్

కామారెడ్డిలో పోటీకి రేవంత్ రెడ్డి సై అన్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కామారెడ్డి ఎవరికీ కంచుకోట కాదు. ఎప్పుడూ ఎకపక్ష ఎన్నికలు జరగలేదు. తెలంగాణ ఉద్యమం హైలో ఉన్నప్పుడు కూడా గట్టి పోటలే జరిగాయి. గంపా గోవర్ధన్ 2009లో టిడిపి పక్షాన గెలిచినా, ఆ తర్వాత పార్టీకి రాజీనామా చేసి, టిఆర్ఎస్ లో చేరి తిరిగి ఉప ఎన్నికలో విజయం సాధించారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గంప గోవర్ధన్ కేవలం నాలుగు వేల ఓట్ల తేడాతోనే విజయం సాధించారు. గత రెండు ఎన్నికల్లో తెలంగాణ సెంటిమెంట్ ఎక్కువగా ఉన్నప్పటికీ తక్కువ ఓట్లతోనే గంప గోవర్ధన్ బయటపడ్డారు. ఈ సారి రేవంత్ రెడ్డి బరిలోకి దిగితే పరిస్థితి వేరుగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం అంచనా వేస్తోంది.

### కేటీఆర్, హరీష్‌పైనా కీలక నేతల పోటీ

కేటీఆర్, హరీశ్‌లకు గట్టి పోటీనిచ్చేందుకు సీనియర్లను రంగంలోకి దింపాలనే చర్చ కాంగ్రెస్ ఎన్నికల కమిటీలో జరిగిందని తెలుస్తోంది. సీఎం కేసీఆర్‌కు వారసుడిగా ఎన్నికల బరిలో ఉన్న మంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మరో మంత్రి హరీశ్‌రావుపై ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పోటీ చేసేలా టికెట్లను ఖరారు చేయాలని ఆలోచిస్తున్నారు. రేవంత్ రెడ్డి పోటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉత్తమ్, కోమటిరెడ్డిలు హైకమాండ్ కు ఏం చెప్పారన్నదానిపై స్పష్టత లేదు. హైకమాండ్

6లో

## భారత్, కెనడా వివాదం

**- వీసాలు పునరుద్ధరించిన భారత్**

- కెనడాలో వీసా సర్వీసులను పునరుద్ధరించిన భారత్
- భారత్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించిన కెనడా
- కెనడా ప్రధాని చేసిన ఆరోపణలతో దుమారం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత్, కెనడాల మధ్య ఇటీవల దౌత్యపరంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే రెండు దేశాలు దౌత్య వేత్తలను బహిష్కరించుకోవడం భారత్‌లో ఉంటున్న దౌత్య అధికారుల సంఖ్యను తగ్గించుకోవాలని కేంద్రం కెనడాకు అల్టిమేటం జారీ చేయడం వంటి చర్యలతో సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి. ఈ క్రమంలోనే పలుమార్లు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో భారత్‌ను ఉద్దేశించి కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

6లో

## మేడిగడ్డ కేసీఆర్ తలరాతను మార్చనుందా.?

- మేడిగడ్డ ప్రాజెక్ట్ కుంగడం ప్రభుత్వ వైఫల్యమేనా
- ప్రభుత్వ వత్తిడితోనే కేసు పెట్టారా
- కాళేశ్వరంలో కేసీఅర్ అవినీతి బయట పడుతుందా
- ప్రాజెక్ట్ కుంగడం వెనక కుట్ర ఉందని ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నంలో కేసీఆర్ కుట్రలు
- మేడిగడ్డ ఘటనలో కుట్ర కోణం లేదని పోలీసుల స్పష్టికరణ
- కాళేశ్వరం కేసీఅర్ కు ఏటియంలా మారిందని ప్రతిపక్షాల విమర్శలు.



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికల వేళ అధికార బీఆర్ఎస్ కు కొత్త తలనొప్పి వచ్చి పడింది. 2018 ఎన్నికల సమయంలో కేసీఆర్ ను గట్టెక్కించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఈ సారి బీఆర్ఎస్ ఓటమికి కారణమయ్యేలా ఉంది. సీఎం కేసీఆర్ గొప్పగా చెప్పుకునే కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ వద్ద కుంగడం ఎన్నికలకు మందు విపక్షాలకు ఆయుధంగా మారింది. ఇప్పటికే దీనిపై బీజేపీ, కాంగ్రెస్ లు కాళేశ్వరంలో అవినీతి జరిగిందని, కేసీఆర్ కు ఏటీఎం లా మారింది అని ఆరోపణలు చేస్తున్నారు. దీనికి

6లో

## కేసీఆర్‌పై పోటీకి సై

**- టీపీసీసీ రేవంత్ కీలక కామెంట్స్**

- పార్టీ ఆదేశిసే కామారెడ్డిలో పోటీ చేస్తా
- కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించటమే లక్ష్యం
- 1 బీజేపీ, జనసేన పొత్తుపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్
- ఆ పార్టీని కూడా కలుపుకోవాలని సూచన



6లో

## కేసీఆర్ దమ్మేందో దేశం మొత్తం చూసింది

**- రేవంత్‌కు గులాబీ బాస్ కౌంటర్**

- అచ్చంపేటలో రేవంత్ రెడ్డికి కేసీఆర్ స్ట్రాంగ్ కౌంటర్
- కేసీఆర్ దమ్మేందో ఇండియా అంతా చూసిందని కామెంట్
- నవంబర్ 30న మరోసారి చూపించాలని పిలుపు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. అందులో బీఆర్ఎస్ అన్నింటి కంటే వేగంగా దూసుకుపోతోంది. ఈ క్రమంలో గులాబీ బాస్ కేసీఆర్ రెండో విడత ప్రచారం కూడా మొదలుపెట్టారు. ఈ క్రమంలో అచ్చంపేటలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ అచ్చంపేట సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి సీఎం కేసీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో కోసం తాను బయల్దేరి 24 ఏండ్లు అవుతోందని కేసీఆర్ గుర్తు చేశారు. తాను మొదలుపెట్టిన రోజు తనతో ఎవరూ లేరని తెలిపారు. అయితే ఈ రోజు మాత్రం లేశినోడు లెవ్వనోడు ఏమేమో మాట్లాడుతుంద్రు అంటూ మొదలుపెట్టారు. కొడంగల్‌కు రా అని ఒకడు గాంధీ బొమ్మ దగ్గరికిరా అని ఇంకొకడు సవాళ్లు విసురుతుండు

6లో

## పేదోడి విజయానికి బాటలు వేయాలి

**- సామాజిక సాధికార యాత్రపై సీఎం జగన్ ట్వీట్**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మళ్లీ అధికారాన్ని చేజిక్కించుకోవడం లక్ష్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సామాజిక సాధికార యాత్రకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ మేరకు రంగంలోకి దిగిన మంత్రులు ప్రజలకు సామాజిక సాధికారత గురించి వివరిస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా సీఎం జగన్ సామాజిక సాధికార యాత్ర పై సోషల్ మీడియా వేదికగా స్పందించారు. వైసిపి ప్రభుత్వంలో సామాజిక సాధికారత సాధ్యమైందని పేర్కొన్న జగన్మోహన్ రెడ్డి దేశ చరిత్రలోనే ఇది ఎక్కడా జరగలేదన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేసిన ఆయన మన ప్రభుత్వంలో నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీలకు కల్పించిన ప్రాధాన్యత ఈ రాష్ట్ర చరిత్రలోనే కాదు, దేశచరిత్రలోకూడా మునుపెన్నడూ చూడనిది అంటూ వ్యాఖ్యానించారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రగతిని ఒక హక్కుగా మన ప్రభుత్వం వారికి అందించిందని వైయస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. 53 నెలల కాలంలో రూ. 2.38 లక్షల కోట్ల డీబీటీలో 75శాతం ఈ వర్గాలకు చేరడమే దీనికి నిదర్శనం అని ఆయన స్పష్టం చేశారు. చట్టం చేసి నామినేటెడ్ పదవుల్లో 50శాతం ఈ వర్గాలకు ఇస్తూ పట్టంకట్టిన ప్రభుత్వం కూడా మనదేనని ఆయన గర్వంగా చెప్పారు. పెత్తందారీ పోకడలున్న వ్యక్తులు, శక్తులు అడుగడుగునా అడ్డుపడ్డా ఎక్కడా వెనకడుగు వేయలేదని వైయస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా పెత్తందారులకు, పేదలకు మధ్య యుద్ధం జరగబోతోందని పేర్కొన్న ఆయన ఆ యుద్ధంలో పేదలే గెలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతా కలిసి కట్టగట్టుకుని వచ్చినా సరే విజయం సాధించేది పేదలే కావాలన్నారు. నేటి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "సామాజిక సాధికార యాత్ర" ద్వారా వీరంతా ఏకమై మన ప్రభుత్వంలో జరిగిన సామాజిక న్యాయాన్ని

6లో



## టీడీపీ క్యాడర్ కేసులకు భయపడొద్దు

**- శ్రీకాళహస్తిలో భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర**

**- ఒక్కొక్కరికి రూ.3 లక్షల ఆర్థిక సాయం - కేసులపై కలిసే ఎదుర్కొందామన్న భువనేశ్వరి**

తిరుపతి (ప్రశ్న న్యూస్) ఏపీలో చంద్రబాబు అరెస్టు తర్వాత చనిపోయిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలను పరార్శించేందుకు ఆయన సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి యాత్ర గురువారం కూడా కొనసాగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టెంబేడు మండల పరిధిలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులను కలిసి భువనేశ్వరి పరామర్శించారు. తంగెళ్లపాలెంనకు చెందిన మోడెం వెంకటరమణ, కొనతనేరికి చెందిన గాలి సుధాకర్, కాసరంనకు చెందిన పరుచూరు వెంకటసుబ్బయ్య గౌడ్ కుటుంబాల్ని పరామర్శించి తలో 3 లక్షల చొప్పు సాయం అందించారు. అనంతరం సాయంత్రం తిరుపతిలో నిర్వహించిన సభలో భువనేశ్వరి మాట్లాడారు. ఎప్పుడూ కుటుంబ సమేతంగా తిరుమలకు

## వైఎస్ఆర్టీపికి 'బైనాక్యులర్' గుర్తు కేటాయించిన ఈసీ

**- 119 స్థానాల్లో పోటీ చేస్తామన్న వైఎస్ షర్మిల**



**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్న వైయస్సార్ తెలంగాణ పార్టీ కి కేంద్ర ఎన్నికల సంఘం ఉమ్మడి గుర్తును కేటాయించింది. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఆ పార్టీకి బైనాక్యులర్ గుర్తును కేటాయిస్తూ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో

6లో

## తెలంగాణ ఎన్నికల్లో వారిదే కీలక పాత్ర

**- అభ్యర్థుల గెలుపోటములు నిర్ణయించేది వాళ్లే**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) యువత.. దేశ నవ నిర్మాణంలో కీలక పాత్ర పోషించేది వీరే. వారి ఆలోచనలు అందరికంటే మిన్నగా, స్పష్టంగా, ఆవేశంగా ఉంటాయి. పాలకులను ప్రశ్నించాలన్నా? వారితో పనులు చేయించాలన్నా ముందుండి నడిపించేది వారే! నమ్మిన వారిని అందలం ఎక్కిస్తారు. నమ్మని వారిని అధ:పాతాళానికి పడేస్తారు. పాలకులను ఎన్నుకునే విషయంలోను వారి ఆలోచనా ధోరణి ఇతరులతో

6లో



# కేసీఆర్ నోట ఓటమి మాట

- ఓడిపోతే మాకేం నష్టం లేదు - ప్రజలే నష్టపోతారు.
- క్షేత్రస్థాయిలో పరిస్థితి తెలిసాక కేసీఅర్ నోట ఓటమి మాట
- కేసీఆర్ పాలనలో ఏ వర్గం సంతోషంగా లేరు. మోసపోని వారు లేరు.
- నియతృత్వం, అణచివేత దోర పాలన ప్రత్యేకతలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎట్టకేలకు సీఎం కేసీఆర్ నోటి వెంట ఓటమి మాట బయటకు వచ్చింది. తాము ఓడిపోతే తమకు ఏమీ నష్టం లేదని ప్రజలకే నష్టం జరుగుతుందన్నారు.గురువారం నాడు రెండో విడత ఎన్నికల ప్రచార సభలను కేసీఆర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా అచ్చంపేటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తు ఓటమి గురించి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. ఈ ఎన్నికల్లో ఓడిపోతే తమకేం నష్టం లేదని ప్రజలకే నష్టమని చెప్పడం ద్వారా ప్రజల్లో భావోద్వేగాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని రాజకీయ వర్గాల అంచనా వేస్తున్నాయి. ఎన్నికల నేపద్యంలో నిర్వహిస్తున్న బహిరంగ సభల్లో కేసీఅర్ ప్రసంగాలు రొటీన్ గా ఉంటున్నాయి. కేసీఅర్ ఉపన్యాసాలలో గతంలో ఉన్న దమ్ము లేదు. ఆత్మ విశ్వాసం స్థానంలో నైరాష్యం చోటు చేసుకుంది. గతంలో లా ప్రతిపక్షాలపై విరుచుకు పడే కేసీఅర్ ఉపన్యాసాలు చప్పగా పేలవంగా ఉంటున్నాయని ఆ పార్టీ నేతలే చర్చించు కుంటున్నారు. దీనికి తోడు కర్ణుని చావుకు శతకోటి కారణాలన్నట్లు ఎన్నికల ముందు కేసీఅర్ కు అన్ని ఎదురు దెబ్బలే తగులుతున్నాయి. నిరద్యోగ సమస్య, ఉద్యోగుల సమస్యలు, రైతుల సమస్యలు,దళితబందు, బీసి మైనారిటీ బందు సమస్యలు, డబల్ బెడ్రూం ఇండ్ల సమస్యలు, నోటిఫికేషన్స్, పేపర్ లీకేజీ సమస్యలు, దరల పెంచడం, భూములను కొల్లగొట్టడం, దరణి లో లోపాలు, అమలు కాని హామీలు, ముందుకు సాగని సంక్షేమ పథకాలు, కాళ్ళేశ్వరం అవినీతి, నాణ్యత లేని లోపభూఇష్టమైన పనులు, మేడిగడ్డ ప్రాజెక్ట్ కుంగిపోవడం వంటి అనేక సమస్యల సుడి గుండలో చిక్కుకొని సీయం కేసీఅర్ కొట్టుమిట్టాడుతు, తన కుటుంబం సంక్షేమమే తెలంగాణ సంక్షేమమని చెప్పకనే చెప్తు బిడ్డకు లిక్కర్ శాఖ కొడుకుకు భూకబ్జా, డ్రగ్స్ శాఖలను అప్పచెప్పి కావలసినంత దోచుకుని మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన కేసీఅర్ రంగులను ప్రజలు పూర్తిస్థాయిలో అర్థం చేసుకున్నారని ప్రతిపక్ష పార్టీల నాయకులు తీవ్రస్థాయిలో ఎండగడుతున్నారు. దీంతో క్షేత్ర స్థాయిలో తన ప్రాభల్యం పూర్థిగా తుడిచిపెట్టుకు పోయిన విషయం తెలుసుకున్న కేసీఅర్ అశలు ఆవిర్లుగా మారి ఓటమి మాట బయటకు వస్తుందని ప్రతిపక్ష నాయకులు ఎద్దేవ చేస్తున్నారు. ఇదిలాఉండగా తన ట్రెండ్ మార్చుకున్న కేసీఅర్ తన వైపల్యాలను బయటకు రాకుండా జాగ్రత్త పడుతు విపక్ష పార్టీలను విమర్శించడం తగ్గించి తమ ప్రభుత్వం చేసిన లేని అభివృద్ధి, సంక్షేమం గురించి ఎక్కువగా చెప్పుకుంటు అరచేతిలో స్వర్గం చూపుతు ప్రజలను మరోకసారి మోసగించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాడు. రేవంత్ కామెంట్లపై నేరుగా ఎప్పుడు స్పందించని కేసీఆర్ అచ్చంపేటలో మాత్రం రేవంత్ పేరు ఎత్తకుండానే విమర్శలకు కౌంటర్ ఇచ్చారు.ఒకరు కొడంగల్ రా, కొడవలితో రా అంటు చాలెంజ్ చేస్తున్నారని విమర్శిస్తు ఎవరు గెలిస్తే తెలంగాణ ముందుకు వెళ్తుందో వారినే గెలిపించాలని ప్రజలను కోరారు.

# చంద్రబాబుకు ఆపరేషన్
# హైకోర్టులో హౌస్ మోషన్ పిటీషన్



రాజమండ్రి (ప్రశ్న న్యూస్) తెలుగుదేశం అధినేత చంద్రబాబు హైకోర్టులో హౌస్ మోన్ పిటీషన్ దాఖలు చేసారు. బెయిల్ పిటీషన్ అత్యవసరంగా విచారాణ జరపాలని కోరారు. మూడు నెలల క్రితమే చంద్రబాబు ఎడమ కంటికి కాటరాక్ట్ ఆపరేషన్ జరిగిందని పిటీషన్ లో పేర్కొన్నారు. ఇప్పుడు కుడి కంటికి ఆపరేషన్ జరపాల్సి ఉందని వివరించారు. దీని పైన న్యాయస్థానం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అయితే, వెకేషన్ బెంచ్ లో బెయిల్ పిటీషన్ నేడు విచారణకు లిస్టు అయింది.

**- కంటికి ఆపరేషన్**

చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఏపీ హైకోర్టులో హౌస్ మోషన్ పిటీషన్ దాఖలైంది. హైకోర్టులో దాఖలు చేసిన ఈ పిటీషన్లతో పాటుగా చంద్రబాబు ఆరోగ్యానికి సంబంధించిన నివేదికలను న్యాయవాదులు జత చేసినట్లు తెలుస్తోందిస్కిల్ కేసులో అరెస్ట్ అయిన చంద్రబాబు తొలి నుంచి క్వాష్ కోసమే ప్రయత్నం చేసారు. హైకోర్టులో క్వాష్ పిటీషన్ డిస్మిస్ కావటంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంలో సుదీర్ఘ వాదనలు జరిగాయి. 17ఏ చంద్రబాబుకు వర్తిస్తుందని..గవర్నర్ అనుమతి లేకుండా అరెస్ట్ చేయటం సరి కాదని చంద్రబాబు తరపు న్యాయవాదులు వాదించార. అయితే, 17ఏ సవరణకు ముందే స్కిల్ కేసు విచారణ ప్రారంభమైందని చంద్రబాబుకు ఈ సెక్షన్ వర్తించదని సీఐడీ తరపు న్యాయవాదులు కోర్టు ముందు గత తీర్పులను ప్రస్తావన చేసారు.

**- హౌస్ మోషన్ పిటీషన్**

రెండు వైపుల వాదనలు విన్న సుప్రీంకోర్టు నవంబర్ 8వ తేదీకి తీర్పు రిజర్వ్ చేసింది. ఇదే సమయంలో ఫైబర్ కేసులో మధ్యంతర బెయిల్ ను వచ్చే నెల 9వ తేదీన విచారణకు నిర్ణయించింది. ఈ సమయంలోనే స్కిల్ స్కాంలో హైకోర్టులో బెయిల్, మధ్యంతర బెయిల్ కోసం దాఖలు చేసిన అనుబంధ పిటీషన్ లపైన వెకేషన్ బెంచ్ రేపు (శుక్రవారం) విచారణ జరపనుంది. న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప బెంచ్ ముందు శుక్రవారం 8వ కేసుగా ఈ బెయిల్ పిటీషన్ విచారణ జాబితాలోకి వచ్చింది. స్కిల్ కేసులో ఏసీబీ కోర్టు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించటంతో చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 19న హైకోర్టు ఈ పిటీషన్ పై విచారణ జరిపి వెకేషన్ బెంచ్ ముందకు వాయిదా వేసింది. చంద్రబాబుకు సంబంధించిన వైద్య నివేదికలను 27 నాటి విచారణకు కోర్టు ముందు ఉంచాలని రాజమహేంద్రవరం కేంద్రం కారాగార అధికారులను ఆదేశించింది.

**-నిర్ణయంపై ఉత్కంఠ**

చంద్రబాబుకు సంబంధించిన వైద్య నివేదికలను 27 నాటి విచారణకు కోర్టు ముందు ఉంచాలని రాజమహేంద్రవరం కేంద్రం కారాగార అధికారులను ఆదేశించింది. సుప్రీంలో క్వాష్ తీర్పు పైన ఆసక్తి నెలకొంది. వచ్చే నెల 8, 9 తేదీల్లో సుప్రీంలో చంద్రబాబుకు సంబంధించిన కీలక తీర్పులు వెలువడే అవకాశం ఉంది. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో చంద్రబాబు బెయిల్ పైన రాజకీయంగానూ టీడీపీలో చర్చ మొదలైంది. దీంతో, చంద్రబాబు మధ్యంతర బెయిల్ విషయంలో హైకోర్టు విచారణ తరువాత ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఉత్కంఠకు కారణం అవుతోంది.

# సీఎంఓలో పనిచేసే వారికి
# సీఈసీ నిభందనలు వర్థించవా

- ఎన్నికల ముందు కేసీఆర్ బ్యాచ్ కు భారీ షాక్
- సీయంఓ లో పనిచేసే ఐఏస్ అధికారులకు వర్థించని సీఈసీ నిబంధనలు
- ఎన్నికల ముందు తమకు అనుకూల ఐఏఎస్ అధికారులకు పోస్టింగులు ఇచ్చుకున్న కేసీఆర్ సర్కార్.
- కొందరు అధికారులు బీఆర్ఎస్ సొంత కార్యకర్తలుగా వ్యవహరశైలి
- రాష్టంలో ఎన్నికల పారదర్శకత లోపించింది
- ప్రతిపక్ష నాయకుల పోన్ ట్యాఫింగులు
- సొంత డబ్బ కొట్టుకోవడంలో నమస్తే తెలంగాణ, టీన్యూస్ చానెల్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ టీకాంగ్రెస్, అధికార బీఆర్ఎస్‌కు, ఆ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్‌కు వరుస షాక్‌లు ఇస్తోంది. ఈసీ తెలంగాణలో పర్యటించిన సమయంలో పలువురు ఐఏఎస్, ఐసీఎస్ అధికారులపై ఇటు కాంగ్రెస్, అటు బీజేపీ ఫిర్యాదు చేశాయి. దీంతో విచారణ జరిపిన ఈసీ నలుగురు ఐఏఎస్‌లు, పలువురు ఐపీఎస్‌లను ఎన్నికల విధుల నుంచి తప్పించింది. ఇది బీఆర్ఎస్‌కు మొదటి షాక్ కాగా తాజాగా టీ కాంగ్రెస్ ప్రతినిధులు బుదవారం నాడు మరోమారు కేంద్ర ఎన్నికల సంఘం కమిషను కలిశారు. తెలంగాణలో కొంత మంది అధికారులను తమ సొంత పార్టీ నాయకులుగా బీఆర్ఎస్ వాడుకుంటోందని ఫిర్యాదు చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జయరాం రమేశ్, సీనియర్ నేత సల్మాన్ కుర్షిద్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, ఎంపీ ఉత్తంకుమార్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టివిక్రమార్క భారత ఎన్నికల సంఘం ప్రధాన అధికారి రాజీవ్ కుమార్‌ను కలిశారు. తెలంగాణలో అధికార బీఆర్ఎస్ అక్రమాలకు పాల్పడుతోందని ఫిర్యాదు చేశారు. పలువురు అధికారుల పేర్లను ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. వారు ఎలా అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారో ఆధారాలతో సహా వివరించారు.

## ఫిర్యాదు చేసింది వీరిపైనే

సీఈసీకి ఫిర్యాదు అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడుతు డీజీపీ అంజనీకుమార్, సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, రిటైర్డ్ ఆఫీసర్లు వేణుగోపాలరావు, నర్సింగరావు, భుజంగరావు, జగన్మోహన్‌రావును బీఆర్ఎస్ తమ సొంత పార్టీ నాయకులుగా వాడుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికల పారదర్శకత లోపించిందని ఈసీకి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

## ఫోన్ల ట్యాపింగ్‌పై

సిట్, ఇంటెలిజెన్స్ అధికారులతో ప్రతిపక్షాలపై నిఘ పెడుతు టెలిఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని రేవంత్ ఆరోపించారు. వారందరు కేసీఆర్ ప్రైవేట్ సైనికులుగా పనిచేస్తున్నారన్నారు. సీఎంవోలో అరవింద్‌కుమార్, సోమేశ్‌కుమార్, స్మిత సబర్వాల్, రాజశేఖర్ వీరందరు బీఆర్ఎస్ ఎన్నికల నిర్వహణను పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. దీర్ఘకాలంగా పదవుల్లో కొనసాగుతున్న వారిపై దృష్టి పెట్టాలని ఈసీకి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

## టీన్యూస్, నమస్తే తెలంగాణపై

రాష్ట్రంలో రాజకీయ పార్టీలకు సొంత న్యూస్ చానళ్లు, దినపత్రికలు ఉన్నాయని, అధికార పార్టీకి చెందిన పత్రిక నమస్తే తెలంగాణ, న్యూస్ చానల్ టీ న్యూస్‌లో వారికి సంబంధించిన కార్యక్రమాలు మాత్రమే చూపిస్తురని తెలిపారు. ఎన్నికలను ప్రభావితం చేసే విధంగా ప్రసారాలు చేస్తున్నాయని ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో ఎన్నికలు అవినీతిమయంగా మారాయని సీఈసీకి దృష్టికి తీసుకెళ్లినట్లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

## వాళ్లకు మూడేళ్ల నిబంధన వర్తించదా

ఇదిలా ఉంటే ఎన్నికల కమిషన్ షెడ్యూల్‌కు ముందే ఒకేచోట మూడేళ్లుగా పనిచేస్తున్న అధికారులను బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించగా ఈ మేరకు ప్రభుత్వం బదిలీలు చేసింది. ఇందులోను తమకు అనుకూలమైన ఐపీఎస్, ఐఏఎస్‌లను పోస్టింగ్ ఇప్పించుకున్నారు.

అయితే భారీగా బదిలీలు చేసినా, సీఎంవోలో పనిచేసే ఒక్క ఐఏఎస్‌ను గానీ, ఒక్క ఐపీఎస్‌ను గానీ మార్చలేదు. దీంతో ఈసీ నిబంధనలు సీఎంవోలో పనిచేసే అధికారులకు వర్తించవా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా కాంగ్రెస్ ఫిర్యాదు మేరకు ఎన్నికల సంఘం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాలి.

## వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలోకి బారీగా చేరికల పర్వం కొనసాగింది

- దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని నియోజక వర్గం ముత్తారం మండలం బి ఆర్ ఎస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చక యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరికకేశనపల్లి,హరిపురం, మచ్చుపేట,గ్రామాల నుండి యువకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ముత్తారం మండల కేంద్రంలోని ముత్తారం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ యూత్ సభ్యులకు ఏఐసీసీ సెక్రటరీ,మాజీ మంత్రివర్యులు,తెలంగాణ రాష్ట్ర మేనిఫెస్టో చైర్మన్, మంథని శాసనసభ్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చొప్పరి సదానందం దొడ్డ బాలాజీ మండల ప్రజా ప్రతినిధులు పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరనున్న ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష

- రేవంత్ బాధిత సంఘం ఏర్పాటు చేసి ఓడించేందుకు కృషి చేస్తా
- టిపిసిసి మాజీ కార్యదర్శి సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి




**కాప్రా(ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టిపిసిసి మాజీ కార్యదర్శి సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసిన విషయం విదితమే, ఉప్పల్ అసెంబ్లీ టికెట్ కోసం పోటీ చేయాలని నిశ్చయించుకున్న, అన్ని సర్వేల్లో తాను గెలిచే అవకాశాలు ఉన్న తనకు కావాలని టికెట్ కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్ లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు.కరోనా సమయంలో ఎంతో మంది పేద ప్రజలకు సేవ చేశానని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ తనకు విద్యార్థి దశ నుండి నేటి వరకు ఎలాంటి అన్యాయం చేయలేదని, కాంగ్రెస్ కార్యకర్తలకు తన అనుచరులకు దన్యవాదాలు తెలిపారు. రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకే పరమేశ్వర్ రెడ్డికి టికెట్ కేటాయించారని ఆయన ఆరోపించారు. రేవంత్ రెడ్డి వాడుకుని అహంకారంతో తన గొంతును తడి బట్టతో కోశారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి వద్ద మోసపోయిన అందరూ తనతో కలిసి రావాలని ఆయన కోరారు. రేవంత్ ఓటమి కి రేవంత్ బాధిత సంఘం ఏర్పాటు చేసి కొడంగల్ లో రేవంత్ ఓటమి నీ కాంక్షిస్తూ ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎల్ ఓ సి అందజేత మంథని చైర్ పర్సన్ పుట్ట శైలజ



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన కుక్కల మల్లయ్య అనారోగ్యంతో భాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంథని నియోజకవర్గ భీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి,పెద్దపల్లి జిల్లా జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ను సంప్రదించగా వారు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 1.5 లక్షలు ఎల్.ఓ.సి మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ ఓ సి ని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సతీమణి పుట్ట శైలజ, సర్పంచ్ సుధాకర్ తో కలిసి గురువారం వారి కుటుంబ సభ్యుల కు అందజేయడం జరిగింది.

## గాంధీని భారీ మెజారిటీ తో గెలిపించుకుంటాం

- శేరిలింగంపల్లి లో గాంధీ హ్యాట్రిక్ విజయం ఖాయం
- బిఆర్ఎస్ మైనార్టీ నాయకుడు ఎంఏ ఖదీర్



**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** శేరిలింగంపల్లిలో ముచ్చటగా మూడోసారి ఆరేకపూడి గాంధీ హ్యాట్రిక్ విజయం సాధించే దిశగా కృషి చేస్తామని హైదర్ నగర్ డివిజన్ మైనారిటీ సీనియర్ నాయకులు ఏంఏ ఖదీర్ అన్నారు. బుధవారం గుల్బర్గా లోని పుణ్యక్షేత్రం ఖాజా బందే నవాజ్ దర్గా లో గాంధీ గెలుపు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి మైనారిటీ మత పెద్దలు మహమూద్ బేగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా గౌడ్ వాడి దర్గా ప్రసాదాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హబీబ్,అష్రోబిన్ హాదీ,యాసిన్ మాలిక్,తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణం లోప భూయిష్టం

**పిల్లర్లు కుంగడానికి నాణ్యత లోపమే కారణం**

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**



మంథని( ప్రశ్న న్యూస్) 2000ల సంవత్సరం గోదావరి జలాల అథారిటీ కమిటీ ద్వారా మొట్టమొదలు గోదావరి జలాల గురించి పోరాటం చేసింది భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం సిపిఐ పార్టీ జాతీయ నేతలు మేడిగడ్డ సందర్శనకు వెళుతూ మంథని పాత పెట్రోల్ బంకు వద్ద విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా చాడా వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... అనేక ఒత్తిళ్ల మధ్య ప్రాణహిత చేవెళ్ల, శ్రీపాద ఎల్లంపల్లి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి తెలంగాణ ఏర్పడ్డ తర్వాత గోదావరికి ఎన్ని అడ్డుకట్టలు కట్టినా తప్పులేదని భావించామని అన్నారు. కానీ ప్రాణహిత చేవెళ్ల తమ్మిడి హెట్టిని కాదని మేడిగడ్డ వద్ద ఎందుకని కూడా మేము ప్రశ్నించామని గుర్తు చేశారు. సరే ఏదైనా ఆనకట్టలు కట్టి ఎత్తిపోతల ద్వారానే నీటిని తరలించడం జరుగుతుంది కాబట్టి ఏదో ఒక ఆరంభం అయితే అయిందని అనుకున్నామని అన్నారు. కాళేశ్వరం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ ప్రాజెక్టు నభూతో నభవిష్యతి అనే రీతిలో ప్రపంచంలో ఇంత పెద్ద ప్రాజెక్టు కట్టబడలేదని ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన రెండు మూడు సంవత్సరాల్లోనే పూర్తి చేశామని ప్రభుత్వం గొప్పలు చెప్పిందని అన్నారు. దాదాపు రూ. 80 వేల కోట్లతో ప్రాజెక్టును పూర్తి చేశారు. కానీ నేడు 17 నుంచి 21 వరకు పిల్లర్లు కృంగిపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. పిల్లర్లు కుంగిపోయాయి అంటే ప్రాజెక్టు నిర్మాణ పనులు లోపభోయిష్టంగా నాసిరకంగా చేశారనేది అర్థమవుతున్నదనీ తేల్చి చెప్పారు. ముమ్మాటికీ ఇది ప్రభుత్వ వైఫల్యం వల్లే జరిగిందనీ చెప్పక తప్పదన్నారు. బంగారు తెలంగాణను చేశామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రాజెక్టులో చేసిన పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించ లేదనీ ఆరోపించారు. ఇది పూర్తిగా మానవ తప్పిదమేనని కుండ బద్దలు కొట్టారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ,కామ్రేడ్ పశ్య పద్మ, ఈ జె నరసింహ, తాండ్ర సదానందం, గోశిక మోహన్, గౌతమ్ గోవర్ధన్, కె. కనకరాజు తాళ్లపల్లి మల్లయ్య, కొవ్వూరి రాజలింగు, వేప చెట్టు రాజన్న, రౌతు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ వద్ద 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి

## 24 గంటలు షిఫ్ట వారిగా విధులు నిర్వహించాలి

**నగదు జప్పు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి**

**ఎగ్లాస్పూర్ వద్దగల అంతర్ జిల్లా చెక్పోస్ట్ ఆకస్మిక తనిఖీ**

**కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**





మంథని(, ప్రశ్న న్యూస్) చెక్ పోస్ట్ వద్ద అధికారులు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం మంథని మండలం ఏక్లాస్ పూర్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్ పోస్ట్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలలో నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని, జప్తు చేసిన నగదును రిజిస్టర్ లో నమోదు చేసి సంబంధిత వ్యక్తులకు రసీదు తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. చెక్ పోస్ట్ వద్ద సీసీ కెమెరాలు 24 గంటలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, 24 గంటల పాటు చెక్ పోస్ట్ వద్ద షిఫ్టుల విధానంలో అధికారులు విధులు నిర్వహించాలని, పోలీస్ అధికారులు, స్టాటిక్ సర్వేలైన్స్ బృందాలు సమన్వయం తో చెక్ పోస్ట్ వద్ద పకడ్బందిగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతి వాహనాన్ని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పై అధికారులు తనిఖీ చేసే సమయంలో రికార్డులు చూపించాలని, పకడ్బందిగా రికార్డ్ నిర్వహణ చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్, తహసిల్దార్ రాజయ్య, పోలీస్ అధికారులు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం

**బి ఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్న**

**మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు**



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని నియోజకవర్గానికి చెందిన ఆయా మండలాల్లోని కాంగ్రెస్ బీజేపీ శ్రేణులు ఆ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. ఇటీవలి కాలంలో మంథని, ముత్తారం, మల్హర్, కాటారం మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తాజాగా మహముత్తారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 200 మంది నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. మంథని భీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాల పల్లి జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ గారి సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని ఈసందర్భంగా వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాభీజెండా ఎగురడం, మధన్నగెలుపు ఖాయమని వారు తెలిపారు.

# బెల్టు షాపులు నిర్వహించిన గుడుంబా అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటాం

## ఎక్సైజ్ సీఐ గురవయ్య



మంథని( ప్రశ్న న్యూస్ ) మోడల్ కోడ్ కంటెంట్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర సాధారణ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మంథని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోగల కమాన్పూర్, రామగిరి, ముత్తారం మంథని మొత్తం నాలుగు మండలాలలో గల ఎక్సైజ్ నేరాలు గుడుంబా, నాటు సారాయి, అక్రమ బెల్లం రవాణా గ్రామాల్లో గల అనధికారిక మద్యం దుకాణాలపై కేసులు గుడుంబా రవాణా చేస్తూ పట్టుబడిన వ్యక్తులు అక్కడక్కడ గ్రామాల్లో అక్రమంగా గుడుంబా తయారు చేస్తూ పట్టుబడిన నేరస్తులు స్వాధీనం చేసుకున్నప్పుడు అదేవిధంగా మంథని స్టేషన్ పరిధిలోని మొత్తం 154 మద్యం షాపులు ఒక బార్ అండ్ రెస్టారెంట్ షాపులపై నియమ నిబంధనలు విధించడం జరిగిందని ఎక్సైజ్ సిఐ గురువయ్య తెలిపారు. ముఖ్యంగా షాపులవారు ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు షాపులు నడపాలన్నారు. ఆర్ వన్ అండ్ ఆర్ 2 రిజిస్టర్లు సరుకులకు సంబంధించినవి ఎప్పటికప్పుడు రాసి ఉంచవలేనని అన్నారు.21 సంవత్సరాల లోపు వ్యక్తులకు మద్యం అమ్మ రాదని అన్నారు. దుకాణాల్లో ఎలాంటి కల్తీ జరిగినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు అవసరమైతే షాపులను సీల్ చేయడం జరుగుతుందన్నారు. ఈ దుకాణాల్లో తరచుగా స్టేషన్ అధికారులు, సిబ్బంది మాత్రమే కాకుండా డి టి ఎఫ్ పెద్దపల్లి, కరీంనగర్ స్క్వాడ్ సిబ్బంది అవసరమైతే ఎస్ టి ఎఫ్ హైదరాబాద్ వారు కూడా నిఘా పెట్టి తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు పై అధికారుల ఆదేశాల మేరకు వారి పర్యవేక్షణలో గుడుంబా స్థానాలపై విస్తృత దాడులు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో పూర్తిగా గుడుంబా నిర్మూలన చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా ఎక్కడైనా గుడుంబా తయారీ అమ్మకం సరఫరా ఉన్నచో తగు సమాచారం మేరకు దాడులు చేయడం జరుగుతుందని అన్నారు. మంథని డివిజన్ పోలీస్ డిపార్ట్మెంట్ సహకారంతో దాడులు చేయడం జరుగుతుందని అన్నారు. కలిగి ఉండడం వంటి వ్యక్తులపై తగు సమాచారంతో దాడులు జరిపి కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. కొన్ని రాజకీయ పార్టీల వారికి చిట్టి ల రూపంలో మద్యం బాటిళ్లు సరఫరా చేస్తున్నారని సమాచారం ఉందని అన్నారు. ఈ విషయంపై కూడా షాపులపై నిఘా ఉంటుందని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి భారీ జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరుగుటకు పై ఆదేశాల మేరకు డివిజన్లో విస్తృత దాడులు జరిపి మద్యం అమ్మకాలను పూర్తిగా నిర్మూలించడం కోసం చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. డివిజన్లో ఎక్కడైనా గుడుంబా అమ్మకాలు గ్రామాల్లో అక్రమ మద్యం దుకాణాలు గంజాయి పై తగు సమాచార అందించిన యెడల ఎక్సైజ్ సీఐ నెంబర్ 8712658820 కు ఎస్ ఐ నంబర్ 8019536636 లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. జూన్ 2023 నుంచి నేటి వరకు నమోదు చేసిన కేసుల వివరాలు బైండోవర్లు 70, సీజ్ చేసిన మొత్తం గుడుంబా 416 లీటర్లు, బెల్లం పానకం 635 లీటర్లు, బెల్లం 300 కేజీలు, పట్టిక 55 కేజీలు, మద్యం 79.5 లీటర్లు, బీర్ లు 73.45 లీటర్లు స్వాధీనం చేసుకున్న వాహనాలు 11 (10 ద్విచక్ర వాహనాలు) ఒక ఆటో బ్రాంచ్ ఆఫ్ బాండ్ ఒక రిమాండ్ అని తెలిపారు.

# 31 న ఓయూ 83వ స్నాతకోత్సవం



ఓయూ(ప్రశ్న న్యూస్) ఉస్మానియా యూనివర్సిటీ 83వ స్నాతకోత్సవాన్ని ఈ నెల 31న యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్ చెప్పారు. ఈ మేరకు గురువారం ఓయూ గెస్ట్ హౌజ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములుతో కలిసి వీసీ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ఛాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందరరాజన్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఓయూ పూర్వ విద్యార్థి అడోబ్ సీఈవో శంతన్ నారాయన్ హాజరై కానున్నట్లు తెలిపారు. శంతన్ నారాయన్ కూడా డాక్టరేట్ అందుకుంటారని, ఓయూ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్న 49వ వ్యక్తిగా నారాయణ్ నిలుస్తారని చెప్పారు. ఇప్పటి వరకు లా విభాగంలో 30, సాహిత్యంలో 12, సైన్స్లో 6 గౌరవ డాక్టరేట్లను ఓయూ ప్రదానం చేసిందని గుర్తు చేశారు. వారిలో 18 మంది ప్రముఖ వ్యక్తులు, ఎనిమిది మంది రాజకుటుంబీకులు, ఆరుగురు విదేశీ ప్రముఖులు, నలుగురు జాతీయ నాయకులు, అయిదుగురు న్యాయమూర్తులు, ముగ్గురు రాష్ట్రపతులు, ఇద్దరు ప్రధానమంత్రులు, ఇద్దరు కవులు ఉన్నారని వివరించారు. జూలై 2021 నుంచి జూలై 2022 వరకు వివిధ కోర్సులు పాసైన వారికి బంగారు పతకాలు ప్రదానం చేస్తామన్నారు. 2022 ఆగస్టు 6వ తేదీ నుంచి 2023 అక్టోబర్ 10వ తేదీ వరకు పరీక్షలు పాసైన వారికి పీహెచ్డీ పట్టాలు ప్రదానం చేస్తామన్నారు. మొత్తం 57 బంగారు పతకాలను 45 మంది విద్యార్థులు గెలుచుకున్నారని, వారిలో ఆరుగురు అబ్బాయిలు కాగా, 39 మంది అమ్మాయిలు కావడం విశేషమన్నారు. 979 మంది పీహెచ్డీ పట్టాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్నారని, వారిలో 608 మంది పురుషులు కాగా, 371 మంది మహిళలని పేర్కొన్నారు. అత్యధికంగా 272 మంది ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ నుంచి, 189 మంది ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సెస్ నుంచి పీహెచ్డీ పట్టాలు అందుకోనున్నారన్నారు. పట్టాలు అందుకునేందుకు దరఖాస్తు చేసుకోని వారు ఎగ్జామినేషన్ బ్రాంచి నుంచి తీసుకోవచ్చున్నారు. ఇప్పటికే పట్టాలు తీసుకున్నవారు సైతం స్నాతకోత్సవంలో తీసుకునేందుకు అర్హులు కారని చెప్పారు. తమ పేర్లు నమోదు చేసుకున్నవారు కంట్రోలర్ కార్యాలయం నుంచి ఎంట్రీపాస్, ఐడీ కార్డులను పొందాలని సూచించారు. బంగారు పతకాలు స్వీకరించనున్న వారి వెంట ఒకరిని మాత్రమే అనుమతిస్తున్నట్లు పేర్కొన్నారు. పీహెచ్డీ పట్టాలు స్వీకరించబోయే వారి వెంట ఎవరినీ అనుమతించబోమని స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులకు పీఆర్వో కార్యాలయం నుంచి పొందిన పాస్ ద్వారా మాత్రమే ప్రవేశముంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్టీ ప్రొఫెసర్ రెడ్యానాయక్, పీఆర్వో ప్రొఫెసర్ ప్యాట్రిక్, యూజీసీ డీన్ ప్రొఫెసర్ మల్లేశం, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఎన్నికల నోడల్ అధికారి రవూఫ్‌ఖాన్**



మంథని(, ప్రశ్న న్యూస్ ) ప్రతీ ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల నోడల్ అధికారి రవూఫ్‌ఖాన్ ఓటర్లను కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వీప్ మహిళా ర్యాలీ కార్యక్రమాన్ని ఆర్వో హనుమనాయక్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పాత పెట్రోల్ పంపు చౌరస్తా నుంచి మంథని డిపో మీదుగా స్థానిక ప్రభుత్వ బాలుర



జూనియర్ కళాశాల వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఆనంతరం బుల్లెట్ కన్నా బ్యాలెట్ బలమైనదని ప్రజాస్వామ్యంలో ఓటు మిసైల్ లాంటిదని అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఆనంతరం జిల్లా నోడల్ అధికారి రవూఫ్‌ఖాన్, ఆర్వో హనుమానాయక్‌లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ఒక ఆయుధం లాంటిందని, అలాంటి ఓటు హక్కును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నిరు. మంథని నియోజకవర్గంలో గతంలో 85 శాతం వరకే ఓటింగ్ జరిగింది, ఈసారి 100 శాతం ఓటింగ్ జరిగేలా ప్రతీ ఒక్కరు ఓటు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా నోడల్ అధికారి తూము రవీందర్, తహసీల్దార్ రాజయ్య, సీఐ సతీష్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ సింగ్, నియోజకవర్గంలోని 10 మండలాల ఎంపీటీలు, వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, మహిళా ఉద్యోగుల, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం..!

**- అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన కృష్ణ మాదిగ.**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) మాదిగల ముద్దు బిడ్డ మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగకు గురువారం జూలూరుపాడు మండల కేంద్రంలో మండల మాదిగలు ఘన స్వాగతం పలికారు, ఎస్సీల వర్గీకరణ పోరాటాన్ని జయప్రదం చేయాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు



మండలంలోని ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు . అనంతరం. ఎమ్మార్పీఎస్ పార్టీ వ్యవస్థాపకులు.మంద కృష్ణ మాదిగ. చంద్రుగొండ క్రాస్ రోడ్డు వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని.పూలమాల వేసి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెల నవంబర్ 18న హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే మాదిగల విశ్వరూప సభ నిర్వహిస్తున్నామన్నారు ఈ సభకు రాష్ట్రంలో నలుమూలల నుండి మాదిగ బిడ్డలు అందరూ హాజరు కావాలని అన్నారు ఈ సభకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఆహ్వానిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు. కుమార్. నాగరాజు. సత్యం. మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఖరి పట్ల నిరసన



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) రైతు ను రాజు చేయాలని సంకల్పం తో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇచ్చి, పెట్టుబడి సాయంగా రైతు బంధు ప్రవేశపెట్టి, రైతు రుణమాఫీ చేసి,రైతు అకాల మరణం చెందితే రైతు భీమా తో ఆ కుటుంబానికి భరోసా కల్పించిన రైతు బాంధవుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రైతు రుణమాఫీ చేయడం.

రైతుల కోసం ఇలాంటి గొప్ప పనులు చేస్తున్న ప్రభుత్వం రైతులకు రైతుబంధు సంక్షేమ పథకాలు ఆపాలని కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎలక్షన్ కమిషన్కు పిర్యాదు చేయడం.దానికి నిరసనగా గడ్డిఅన్నారం డివిజన్ భారాస పార్టీ ఆధ్వర్యంలో పి.టి కాలనీ చౌరస్తా వద్ద నిరసన, దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు జక్కల శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్ రమేష్ ముదిరాజ్, రమణ రెడ్డి, రవీందర్ రెడ్డి,సన్నీ యాదవ్, ప్రదీప్ గౌడ్, విక్కీ గౌడ్, సాయినాథ్, బుచ్చయ్య, నారాయణ, ఉదయ్, మల్లేష్, విజయలక్ష్మి, పరమేశ్వరి, వాని, పద్మ, ఉమ, హసీనా, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోతంగల్ సొసైటీ చైర్మన్,
# సెక్రటరీ ఒంటెద్దు పోకడలా.?

**ఇరువురు ఏకపక్ష నిర్ణయాలతో సొసైటీకి నష్టం కలిగించి**
**రైతులకు మోసం చేస్తున్నారా.?**
**పాలకవర్గానికి రైతు నుంచి ప్రాధాన్యత లేదా.?**
**ఇరువురు సొసైటీకి నష్టం కలిగిస్తున్నారా.?**
**పోతంగల్ సొసైటీ వైస్ చైర్మన్ గంధపు పవన్ మాజీ ఎంపీపీ**



పోతంగల్( ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని పోతంగల్ సొసైటీలో వైస్ చైర్మన్ గా పనిచేసిన గంధపు పవన్ మాజీ ఎంపీపీ తన పదవికి రాజీనామా చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలో చైర్మన్ శాంతిశ్వర్ పటేల్ కార్యదర్శి భరత్ ఇరువురు కలిసి సొసైటీకి నష్టం కలిగించేలా చేస్తున్నారని రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. దీనివల్ల సొసైటీ నష్టం బారిన కొనసాగుతుందని అన్నారు. వారి ఏకపక్ష నిర్ణయాల వల్ల ,స్వార్థం ,స్వలంబన కోసం రైతులకు తీరని అన్యాయం జరగడమే కాకుండా సొసైటీకి చెడ్డ పేరు వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే నాలుగు సార్లు మహాసభలు జరిగినప్పటికీ సెక్రెటరీ భరత్ పై అనేక ఆరోపణలు రైతులు కురిపించి సుమారు నాలుగు కోట్ల రూపాయలు దోచి వేశాడని తన స్వార్థం, కోసం వాడుకున్నారని, రైతులు ఆయన నిలదీసిన వైనం నెలకొంది. ఇప్పటికీ సుమారు నాలుగు కోట్ల లెక్కలు చెప్పలేదని రైతులు ఆగ్రహంలో ఉన్నారు. దీనిపై కోర్టులో కేసు వేయడానికి రైతులంతా తీర్మానం చేసినప్పటికీ, కోర్టులో కేసు వేస్తే ఆలస్యం అవుతుందని దీనికి అందరూ కలిసి తీర్మానం చేసుకొని ఆరోపణలు ఎదుర్కొంటున్న సెక్రెటరీ కారణం అంటూ ఆయన నుండి రాబట్టుకోవాలని తీర్మానాలు రైతులు సమావేశంలో చేసుకోక ముందు నిలదీసిన సంఘటన జరిగిందని విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. సుమారు నాలుగు కోట్ల వరకు కుంభకోణం జరిగిందనే విషయం, సుమారు నాలుగు సార్లు మహాసభ నిర్వహించి రైతులు నిలదీసిన వైనం, జిల్లా అంతా హార్ట్ టాపిక్ గా మారింది, ఇంత పెద్ద మొత్తంలో కుంభకోణం పోతంగల్ సొసైటీ లో జరగడం ఎంతవరకు సమంజసం అని రైతులు ప్రజలు వేళ్ళు కోరుకుంటున్నా పరిస్థితి నెలకొంటుందని ఈ విషయం చాలా ఆశ్చర్యకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొసైటీలో పాలకవర్గానికి సరైన ప్రాధాన్యత లేదని, పాలకవర్గం ఏ నిర్ణయం తీసుకో లేని దీనమైన పరిస్థితిలో ఉందని గంధపు పవన్ పేర్కొన్నారు. సొసైటీ చైర్మన్ కార్యదర్శి తీరువల్ల పాలకవర్గానికి విలువ లేకుండా పోయిందని రైతులు, పాలకవర్గానికి సరైన ప్రాధనత ఇవ్వడం లేదని అంతేకాకుండా పాలకవర్గంపై చిన్న చూపు ఉందని, ఈ విధమైన పలు కారణాలవల్ల, తాను వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్టు ,చేశాను అని గంధపు పవన్ పేర్కొన్నారు.

పోతంగల్ సోసైటీ బాగుపడాలంటే అభివృద్ధి చెందాలంటే సభ్యులు రైతుల వద్ద సరైన ప్రాధాన్యత ఉండాలంటే సెక్రెటరీ భరత్ ,చైర్మన్ శాంతిశ్వర్ పటేల్ వారి తీరు మార్చుకోవాలని అప్పుడే సొసైటీ డెవలప్మెంట్ అవుతుందని ఆయన పేర్కొన్నారు. సభ్యుల కోసం ,రైతుల కోసం సొసైటీ అభివృద్ధి కోసం తాను, తన పదవికి రాజీనామా చేసినట్టు పేర్కొన్నారు.

# బోయిన్ పల్లి బూత్ స్థాయి సమావేశంలో మాధవరం



కాంటోన్మెంట్( ప్రశ్న న్యూస్) కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రజల గుండెల్లో తనకంటూ ఓ బ్రాండ్ ని సంపాదించుకున్న స్థానిక ఎమ్మెల్యే కృష్ణా రావు.సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కృష్ణా రావు ఎన్నికల ప్రచార నాగారా వాస్తుకి తన గెలుపుకి వేదికైనా ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ నుంచే ప్రారంభిస్తారు. అయన ఏది తలపెట్టిన నలుగురికి ఆదర్శంగా ఉండేలా ఉంటుంది. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే రాష్ట్రము లో ఏ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు పాదయాత్ర చేపట్టక ముందే 45 రోజులు 9 డివిజన్ లో ప్రతి డివిజన్ లో 5 రోజులు పాదయాత్ర చేపట్టి ఏమైనా మిగిలిన అంశాలు, మౌలిక సమస్య పై ప్రజలతో చర్చించించి, అధికారులతో సమీక్ష చేసి పరిస్కారం చేశారు. నియోజకవర్గంకు అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశారు కృష్ణరావు. అలాగే జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న కూకట్పల్లి సర్కిల్ కార్యాలయం లో అత్యధిక పన్ను యేటా 270 కోట్ల పై చిలుకు వుసూల్ చేసి దానికి అనుగుణంగా ప్రభుత్వం నుంచి నిధులు తీసుకునివచ్చి అభివృద్ధి చేశారు.ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ప్రముఖ పుణ్య క్షేత్రాలు సందర్శించి పాత మొక్కులుతీర్చుకొని,కొత్త కోరికలు తీర్చాలని దేవుళ్ళని కోరుకున్నారు.నిన్న గురువారం ఓల్డ్ బోయిని పల్లి డివిజన్ లో బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం ను ప్రారంభించిన అనంతరం భాగ్య శ్రీ సామాజిక భావనము లో బూత్ స్థాయి సమావేశం లో పాల్గొన్నారు.మాధవరం కృష్ణారావు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ గులాబీ బాస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రములో భారాసా వ్యవస్థాపకుడు సీఎం కెసిఆర్ పథకాలు ప్రవేశ పెట్టడమే కాకుండా లబ్దిదారులకు అందేలా రూపకల్పనా చేయడం ఇతరరాష్ట్రా నేతలు ఆదర్శంగా తీసుకుంటున్నారని తెలిపారు. అలాగే బోయిన్ పల్లి డివిజన్ నుంచి మునుపటి కన్నా రేపటి ఎన్నికల్లో భారీ నుంచి అతి భారీ మెజారిటీ వచ్చేవిందా అందరు ముందుకు సాగాలని కార్యకర్తలుకు దిశా నిర్దేశం చేశారు. అభివృద్ధి చేసినది మనమే ఓట్లు అడిగే నైతిక హక్కు మనకున్నది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్, బోయిన్ పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ జి నరేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు మక్కల నర్సింరావు,కర్రీ లావణ్య,కూకట్పల్లి నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు ఇజాజ్, డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు ఇర్ఫాన్, డివిజన్ ఎస్సి సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి,డివిజన్ జనరల్ సెక్రటరీ మేకల హరినాథ్,కూకట్పల్లి కార్మిక విభాగ కార్యదర్శి సిహెచ్ పోచయ్య, ఉదయ్ రాణి, లలిత,ఉమా తదితరులు పాలొగొన్నారు.

# డ్రైవర్ నిర్లక్షానికి నిండు ప్రాణం బలి






కాంటోన్మెంట్( ప్రశ్న న్యూస్ ) హైదరాబాద్ మహానగరంలో రోడ్డు ప్రమాదాలు రోజు రోజు కు మీతి మీరిపోతున్నాయి. జంట నగరాల్లో 53 పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల్లో ప్రజల కుటుంబాల్లో చీకటి మిగులుస్తుంది.రోడ్డుప్రమాదాల్లో చిన్న చిన్న సంఘటనలతో ప్రాణాలతో బయట పడేవారు కోకొల్లలు.కానీ హెవీ మోటర్ వెహికల్ డ్రైవర్ల నిర్లక్ష్యానికి, పేదింటి పెద్ద దిక్కులు ప్రాణాలు కోల్పోవడం ఆ కుటుంబం రోడ్డున పడడం ప్రస్తుతం సమాజం లో మనం చూస్తున్న సంఘటనలు. ఈ నేపథ్యంలో లో సికింద్రాబాద్ బోయిన్ పల్లి "పల్లవి మోడల్ హైస్కూల్" అస్మత్ పేటకు చెందిన జ్యోతి వయస్సు (42)గత 12 ఏళ్ల నుంచి ఆ పాఠశాలలో వాహనం క్లీనింగ్ చేసే విధులు నిర్వహిస్తుంది.తనతో పాటు ఆమె భర్త యాదగిరి సెక్యూరిటీ గార్డ్ గా పని చేస్తున్నాడు.ప్రతి రోజు లాగానే స్కూల్ కి చెందిన పార్కింగ్ గ్రౌండ్ లో నిన్న ఉదయం 6:23 నిమిషాలకు బస్సు శుభ్రం చేసి,మరో బస్సుని శుభ్రం చేసేందుకు వెళ్తున్న తరుణంలో అదే స్కూల్ కి చెందిన టీఎస్ 08యూఏ 0276 వాహనం ఢీ కొనడంతో మృత్యువాతా పడింది జ్యోతి. ప్రమాదంలో తలకు గాయం కారణంగా ముక్కు,చెవిలో నుంచి రక్తశ్రావం కాగా ప్రాణాలు కోల్పోయింది.విషయాన్ని గమనించిన సహా ఉద్యోగలు రక్తములో పడిఉన్న జ్యోతిని హుటాహుటిన బోయిని పల్లి లో ఉన్న ప్రయివేట్ హిస్పిటల్ కి తరచగా పరీక్షలు నిర్వహించిన అనంతరం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.విషయం తెలిసిన జ్యోతి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

**ఎమ్మార్పీఎస్ రంగప్రవేశం తో వాస్తవాలు వెలుగులోకి..**

పల్లవి స్కూల్ లో చోటుసుకున్న సంఘటనతో మృతురాలు పక్షాన ఎమ్మార్పీఎస్ నేతలు, స్థానికులు కలిసి యాజమాన్యంను నిలదీయగ పొంతన లేని సమాధానాలతో చల్లగా జారుకుంటే యాజమాన్యంకి వ్యతిరేకంగా సికింద్రాబాద్ కాంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ కిషన్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మృతిరాలి బంధువులు నినాదాలు చేశారు.

**కార?న ఇన్స్పెక్టర్ వివరణ..**

బోయిని పల్లిలో పల్లవి మోడల్ హైస్కూల్ లో పనిచేసే జ్యోతి అదే స్కూల్ కి చెందిన బస్సు ఢీ కొట్టి చనిపోయిందన్న సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకున్న సీఐ విద్యాసాగర్ రెడ్డి, ఎస్సై లకన్ పంచనామా చేసి మృతదేహన్ని గాంధీ హాస్పిటల్ కి తరలించారు అలాగే ప్రమాదానికి కారకుడైన సంతోష్ గౌడ్ (38)ను అదుపులోకి తీసుకుని ఐపీసీ 304(ఏ) కింద కేసు నమోదు చేశారు.

**పోలీస్ స్టేషన్ లో స్కూల్ యాజమాన్యం హైడ్రమా..**

మృతిరాలు జ్యోతి కుటుంబానికి న్యాయం చేయడంలో స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ, స్టేషన్ లో 6 గంటలు పాటు కాలయాపన చేశారు. సికింద్రాబాద్ కాంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్నాయకులు,జ్యోతి కుటుంబ సభ్యులు మ్యానేజ్మెంట్ సమయం వృధా చేయడమే కాకుండా అసలు విషయాన్ని దాస్తున్నారనిను నీలదీయడం తో డ్రైవర్ సంతోష్ గౌడ్ హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ లేదని ఎల్ఆర్ పై విధులు నిర్వహిస్తున్నాడని, ఈ సంఘటన పై పూర్తి బాధ్యత స్కూల్ యాజమాన్యందే అంటు కిషన్ మాదిగ హెచ్చరించడంతో దిగివచ్చిన యాజమాన్యం"ఐదు లక్షలు" యిచ్చి చేతులు దులుపుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. అలాగే ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అజిత్ కళ్యాణ్ మాట్లాడుతూ వాహనభీమా (ఇన్సూరెన్స్)లబ్ది మృతురాలి కుటుంబానికి అందించాలని లేని పక్షంలో కోర్టు మెట్లు ఎక్కెందుకు కూడా వెనకడమని స్పష్టం చేశారు.అదిగాక పల్లవి మోడల్ హై స్కూల్ లో సుమారు నలపై మంది డ్రైవర్లు వీధులు నిర్వహిస్తున్నారు.అందులో ఎవ్వరికీ హేవీ వెహికల్ వాహనం నడిపే అనుభవం లేదని,ఈ యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. తిరుమలగిరి ఆర్టీవో అధికారులు పల్లవి మోడల్ హై స్కూల్ లో తనిఖీలు నిర్వహించాలీ,వాహనాలు పత్రలతో పాటు డ్రైవర్ల అనుభవం,వారి స్థితి గతులను పరివేక్షించాలని విజ్ఞప్తి చేశారు ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత కల్యాణ్ వాల్మీకి.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్)ఎల్బీనగర్ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి చేస్తున్నటువంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలోచేరుతున్నామని

చెప్పడం జరిగింది చేరిన వారిలో పలు పార్టీలో నుంచిబండారు సత్తిరెడ్డి, చిన్న మధు ,రాఘవేందర్ రెడ్డి ,మహేందర్ యాదవ్, రమావత్ అశోక్ నాయక్ కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ఎల్బీనగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి చేగోని విట్టల్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ధర్మపురి పిఎస్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

**ధర్మపురి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లాలోని ధర్మపురి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ పరిసరాలను, పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్ హెచ్ వో, రెస్ట్ రూమ్, లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు. 5%ా% అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24ఐ7 గస్తీ నిర్వహించాలని, సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. అనతరం ధర్మపురి లో ఉన్న ఈవీఎం గోడౌన్ ను,స్ట్రాంగ్ రూమ్ అధికారులతో కలిసి సందర్శించారు. ప్రస్తుత సాధారణ ఎన్నికలలో వినియోగించాల్సి ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి రవీంద్ర కుమార్, ధర్మపురి సి.ఐ రమణమూర్తి, ఎస్సై దత్తాత్రి సిబ్బంది పాల్గొన్నారు

# కంటోన్మెంట్‌లో కారు జోరు

**- అభివృద్ధికి ప్రజల ఆశీరర్వాదం కావాలి.లాస్య నందిత**
**- సాయన్న పై సానుభూతి, అమ్మాయి అన్న మమకారం**
**- కంటోన్మెంట్లో లాస్యనందిత పాదయాత్ర**
**- ప్రచారం లో సెల్ఫీ దిగి, కూరగాయలు అమ్మిన లాస్య**



కాంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్ ) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ఓటర్లు అధికారం కట్ట పెట్టాలని బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ప్రజలతో మమేకం అయ్యేలా వార్డ్ లో పాదయాత్ర చేపట్టారు.ప్రజల తో అభివృద్ధి పై సంబాశించారు. దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న నాయకత్వంలో ప్రతి వార్డును అభివృద్ధి చేశారాని తెలిపారు. సాయన్న పై సానుభూతి, అమ్మాయి అన్న మమకారంతో ఐదో వార్డు ప్రజలు అభ్యర్థి లాస్యనందితకు మద్దతుగా మరోసారి బీఆర్ఎస్ ను గెలుపిస్తాం మంటున్నారు.మీ ఆశీర్వాదంతో గెలిచిన తర్వాత కాంటోన్మెంట్ రూపు రేకలు మార్చుతాని ప్రజలకు హామీ ఇచ్చారు.కంటోన్మెంట్ నియోజకవర్గం 5 వార్డు పరిధిలోని పలు బస్తీలు, కాలనీల్లో ఆమె పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు.మహాత్మాగాంధీ నగర్ బస్తీ, సంజీవయ్య నగర్, వీకర్ సెక్సన్, సెకండ్ లక్ష్మీనగర్, ఇంద్రపురి రైల్వే కాలనీలో పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా లాస్యనందితకు ఘనస్వాగతం లభించింది.స్థానిక యువత సెల్ఫీ తీసుకుని ఫోటో లకు పోజులిచారు. మరో వైపు ప్రచారంలో భాగంగా కూరాగాయలు అమ్మిన లాస్య అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ పాదయాత్రలో బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, భారసా సీనియర్ నాయకులు పెద్దల నర్సింహ్మా యాదవ్, పార్టీ నేతలు గిరి, రావు,రాజు, హరిచర్డ్ రాజు, బాలమ్మ, పద్మ, మాస్టర్ తో పాటు యువ నాయకులు, ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు, మహిళా విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధు పథకాన్ని అమలు చేసిన ఘనత కేసీఆర్ దే

**- ఉప్పల్ ఇంచార్జి రావుల శ్రీధర్ రెడ్డి**




కాప్రా(ప్రశ్నన్యూస్) ఉప్పల్ అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి రావుల శ్రీధర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డితో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు పథకాన్ని అమలు చేసి 63 లక్షల మంది రైతులకు 73 వేల కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాల్లోకి జమచేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని కాపీ కొట్టిందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. కేసీఆర్ బరోసా పేరుతో 16000 వేల రూపాయలు రైతులకు ఇద్దామనుకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల కమిషన్ కు పిర్యాదు చేశారన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం మూడు గంటలు చాలంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘర్షణకు దారితీసిన ఛానల్ చర్చావేదిక

**మేడ్చల్** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఓ ఛానల్ నిర్వహించిన చర్చా వేదికకు హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థుల మధ్య గొడవకు దారి తీసింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వివేక్, బిజెపి అభ్యర్థి శ్రీశైలం గౌడ్పై చేయి చేసుకున్నారు. దాంతో కార్యకర్తల మధ్య పెద్ద గొడవకు దరితీయగా పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. గొడవ అనంతరం మీడియాతో మాట్లాడిన కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి...ఈ గొడవ కబ్జాలపైసమాధానాలు చెప్పలేక నాటకామాడారని ఆరోపించారు. వందల ఎకరాల్లో ప్రభుత్వ భూములు కబ్జా చేసి కోట్ల రూపాయలు సంపాదించి విర్రవీగుతున్నారని మండిపడ్డారు.

## కర్నాటకలో రోడ్డు ప్రమాదం

**- 13 మంది మృతి**





**అనంతపురం** కర్ణాటకలోని చిక్కబల్లాపుర సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని సుమో వెనక నుంచి ఢీకొట్టింది. సుమో ప్రయాణిస్తున్న 13 మంది మృతి చెందారు. వీరంతా శ్రీ సత్య సాయి జిల్లాగోరంట్ల మండలంలోని సమీప పల్లెలకు చెందిన వారిగా గుర్తించారు. పండుగ కోసం ఊరికి వచ్చి తిరుగు ప్రయాణంలో వెళ్తుండగా ప్రమాదం జరిగింది. మృతి చెందిన వారంతా బెంగళూరులో కూలి పనులకువెళ్లేవాళ్లు.

## వామపక్ష నేతల అరెస్టు

**విజయవాడ** విజయవాడ గుణదలలోని ఫ్లై ఓవర్ నీర్మాణానికి శంకుస్థాపన జరిగి 14 సంవత్సరాల గడుస్తున్నా, నేటికీ పూర్తి చేయలేదు. దాంతె వాయపక్షనేతలు ఈరోజు మహాధర్నాకు పిలుపునిచ్చారు. గురువారంనాడు మహా ధర్నాకు వెళుతున్న సిపిఎం నేతలు బాబురావు కాశీనాధులను సింగినగర్ ఫ్లైఓవర్ పై పోలీసులు అరెస్టు చేసారు. మిగిలిన వామపక్ష నేతలను గుణదలలో అరెస్టు చేసే మాచవరం పోలీస్ స్టేషన్కు తరలించారు

## మావోయిస్టు లేఖ కలకలం

**కొత్తగూడెం** జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో వెలిసిన మావోయిస్టు లేఖలు కలకలం రేపాయి. వాజేడు, వెంకటాపురం ఏరియా కమిటీ మావోయిస్టు కార్యదర్శి సుధాకర్ పేరుతో లేఖ ను విడుదల చేసారు. భూటకపు అసెంబ్లీ ఎన్నికల ను బహిష్కరించాలని, ఓట్ల కోసం వచ్చే బి.జే.పి .బి.ఆర్.ఎస్ పార్టీ లను తరిమి కొట్టండని లేఖలో మావోయిస్టులు పిలుపునిచ్చారు. హరిత హారం పేరుతో పోడు బూముల్లో మొక్కలు నాటి రైతుల భూములను లాక్కుంటున్నారని లేఖలో పేర్కొన్నారు. బి.జే.పి ప్రభుత్వం మోడీ నాయకత్వంలో బ్రాహ్మనియ ,హిందుత్వ మతోన్మాదం పేరుతో దళితులపై,మైనారిటీల పై దాడులు చేస్తున్నారని మావోయిస్టు ల లేఖలో పేర్కొన్నారు.



## ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్లి న రాంపూర్ గ్రామం బీఆర్ఎస్. నాయకులు



**నాగర్ కర్నూల్** అచ్చంపేట సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు రాంపూర్ గ్రామం బీఆర్ఎస్. నాయకులు తరలి వెళ్లారు. బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల సుదీర్ గౌడ్ ఆధ్వర్యం లో 150 మంది బీ ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలూ అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ప్రభుత్వా విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎమ్మెల్యే అభ్యర్థి గా అచ్చంపేట నియోజకవర్గం లో పోటీ చేస్తున్న సందర్భంగా సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రఘుపతి , వెంకటేశ్,బలిశ్వరమ్మ, శ్రీనివాసులు, మల్లయ్య, జ్యోతి, రాజు, మసమ్మ బాలస్వామి, వసంత, తో పాటు 150 మంది పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

**మేడ్చల్** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ ఎదురయింది. ఏఎస్ రావు నగర్ కార్పొరేటర్ శిరీష, ఆమె భర్త సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి గురువారం కెసిఆర్ సమక్షంలో ప్రగతిభవన్లో బి ఆర్ ఎస్ లో చేరుతున్నట్టు వెల్లడించారు. సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అనేవాడు నన్ను నమ్మించి తడి గుడ్డతో గొంతుకోచాడని కొడంగల్ లో రేవంత్ రెడ్డిని ఓడించే వరకు నిద్రపోనని నాకు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి విభేదాలు లేవని కానీ రేవంత్ నమ్మించి మోసడం చేయడంలో ముందుంటాడని ఆయనని మల్కాజ్గిరి ఎంపీ చేస్తే నన్ను ఎడారిలో వదిలేసిన వదిలేసాడని ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం కెసిఆర్ సమక్షంలో టిఆర్ఎస్ లో జాయిన్ అయిన తర్వాత ఉప్పల్ నియోజకవర్గంలోని నా కార్యకర్తలతో కొడంగల్ లో రేవంత్ కు వ్యతిరేకంగా ప్రచారం చేయబోతున్నానని ఆయన తెలిపారు

## చెక్ రిపబ్లిక్‌లోని నాడ్ లాబెమ్ పట్టణంలో నోట్ల వర్షం

**న్యూ ఢిల్లీ :** చెక్ రిపబ్లిక్ లోని నాడ్ లాబెమ్ పట్టణంలో నోట్ల వర్షం కురిసింది. చెక్ ఇన్ఫ్లుయెన్సర్, టీవీ హోస్ట్ కమిల్ బార్టోషేక్ హెలికాప్టర్ ద్వారా మిలియన్ డాలర్ల సొమ్మును ప్రజలపై కుమ్మరించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.కమిల్ ముందుగా ఓ పోటీ నిర్వహించి అందులో గెలిచిన వారికి భారీగా సొమ్మును బహుమతిగా అందించాలనుకున్నాడు. అయితే, అతడు పెట్టిన పోటీలో ఎవరూ గెలవలేకపోయారు. దీంతో ఏం చేయాలా అని ఆలోచించాడు. ఇందుకోసం ప్రత్యామ్నాయ ప్రణాళికను రూపొందించాడు. పోటీదారులందరికీ ఆ డబ్బును పంచాలని నిర్ణయించాడు. ఈ క్రమంలో ఆదివారం ఆరుగంటలకు ఆ డబ్బును పంచుతానని పోటీదారులకు మెయిల్ ద్వారా తెలియజేశారు. ఈ మేరకు ఆ సమయానికి రావాల్సిందిగా ఓ ప్రదేశాన్ని మెయిల్ద్వారా సమాచారం ఇచ్చాడు.ఇక అనుకున్న సమయానికి నిర్దేశించిన ప్రాంతానికి ఓ కంటైనర్లో ఒక మిలియన్ డాలర్లను నింపుకొని వెళ్లాడు. హెలికాప్టర్ ద్వారా లాబెమ్ పట్టణానికి సమీపంలోని ప్రదేశంలో ఆ డబ్బును జారవిడిచాడు. అతడు జారవిడిచిన మొత్తం డబ్బు విలువ భారతీయ కరెన్సీ ప్రకారం సుమారుగా రూ.8 కోట్లకు పైమాటే. ఇక ఆ డబ్బుకోసం అక్కడున్న వారు పోటీపడి మిరీ దాన్ని పోగు చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను కమిల్.. ఇన్స్టాగ్రామ్ ద్వారా షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

## 27న దొర్నిపాడు పాడు గ్రామ సచివాలయ జగనన్నకు చెబుదాం



**నంద్యాల :** వారంలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమంలో భాగంగా ఈనెల 27వ తేదీ దొర్నిపాడు మండల కేంద్రం గ్రామ సచివాలయ ఆవరణలో (ఎంపిడిఓఆఫీస్ దగ్గర) మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27వ తేదీదొర్నిపాడు మండల కేంద్రం గ్రామ సచివాలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తామన్నారు. ఈఅవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లాకలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## వాలంటీర్తో ప్రేమ..లీల

**- కడప జిల్లా ప్రొద్దుటూరులో భర్త ఆత్మహత్య**

**- భర్త ప్రాణం తీసిన వివాహేతర సంబంధం**

**కడప** ప్రొద్దుటూరు మండలం దొరసానిపల్లె సచివాలయంలో మహిళా సంరక్షణ అధికారిగా ఉన్న శివశంకర్రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య ప్రేమలీల వాలంటీర్ పబ్బతి శ్రీనుతో ప్రేమలీలకు వివాహేతరసంబంధం బయటపడింది. దాంతో భార్య ప్రేమలీలపై భర్త శివ శంకర్రెడ్డి మండిపడ్డారు. దాంతో భార్య భర్తను చంపేందుకు ప్రియుడితో కలిసి ప్లాన్ వేసింది. భార్య ప్లాన్ని శివశంకర్ రెడ్డి ముందే పసిగట్టాడు.దసరా రోజు శివశంకర్రెడ్డిని పబ్బతి శ్రీను, స్నేహితుడు రాజా బెదించచారు. దాంతో భయంతో ప్రేమలీల భర్త శివశంకర్రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. సూసైడ్ నోట్ రాసి పురుగుల మందు తాగి చనిపోయాడు.ప్రేమ లీల, పబ్బతి, శ్రీను, రాజాపై కేసు నమోదు అయింది.

## కర్నాటక రోడ్డు ప్రమాదంపై సీఎం జగన్ విచారం

**విజయవాడ** కర్ణాటకలోని చిక్కళ్ళాపూర్ రోడ్డు ప్రమాదం పై ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. కర్ణాటకలోని చిక్కళ్ళాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సత్యసాయి జిల్లాకు చెందిన ప్రయాణికులు దుర్మరణంచెందడం ఎంతో కలచివేసింది. మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. బాధిత కుటుంబాలకు మన ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుంది. ప్రమాదంలోగాయపడి పరిస్థితి విషమంగా ఉన్న వ్యక్తికి మెరుగైన వైద్యం అందేలా చేస్తున్నామని అయన అన్నారు.

## రిటైర్డ్ అధికారులను తొలగించాలి

**న్యూఢిల్లీ** ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ నేతలు మీడియాతో మాట్లాడారు. అధికారిక భవనాల్లో రాజకీయ కార్యకలాపాలు జరగకుండా చూడాలని ఈసీని కోరాం. బీఆర్ఎస్ మద్దతిస్తున్న అధికారులకు ఎన్నికల విధులుఅప్పగించవద్దని కోరాం. రిటైర్డ్ అధికారులను వెంటనే తొలగించాలని కోరామని టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి వెల్లడించారు. . డీజీపీ అంజనీకుమార్ని, సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్రను వెంటనే ఎన్నికల విధుల నుంచి తొలగించాలి. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావును తొలగించాలని అయన అన్నారు.

## ఇలాంటి ఎన్నికలను నేను చూడలేదు



**హైదరాబాద్** కేంద్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామనే ఆలోచన వచ్చింది. అందుకే పాఠ్య పుస్తకాల్లో ఇండియా పేరు తీసేసి భారత్ అని పెడుతున్నారని కాంగ్రెస్ నేత వి హనుమంతరావు అన్నారు. దీనిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రపంచంలో పేరున్న దేశం ఇండియా. ఓట్ల రాజకీయాలని చేస్తున్నారు. ఎన్నికల పేరుతో ఎక్కడ చూసినా చెక్ పోస్టుల ఏర్పాటు చేసి సామాన్య మధ్యతరగతి ప్రజలని ఇబ్బందులు పెడుతున్నారు . ఇలాంటి ఎలెక్షన్స్ ని నేను ఎప్పుడు చూడలేదని అయన అన్నారు. ..

## రాయపట్నం చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**జగిత్యాల** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా వాహన తనిఖీలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన రాయపట్నం డిస్ట్రిక్ట్ బార్డర్ చెక్ పోస్ట్ ను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని ఎన్నికల నియమావళి అమల్లోకి ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ జరుగుతుందని, ఎవరూ ఓటర్లను ప్రలోభపెట్టే ఏలాంటి చర్యల కు దిగవద్దని, పట్టుబడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామన్నారు. సరైన ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తం లో డబ్బులను తీసుకెళ్తే సీజ్ చేస్తామన్నారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో డబ్బులు తీసుకెళ్లాలని సూచించారు. నగదుకు సంబంధించిన తగిన ఆధారాలు, ధ్రువపత్రాలను వెంటే ఉంచుకోవడం ఉత్తమమని అన్నారు.చెక్ పోస్ట్ సిబ్బంది వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని, అప్రమత్తనీగా వ్యవహరించాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు, సిబ్బందికి ఎస్పీ సూచించారు.

## మునిసిపల్ కమిషనర్ పై ఎంపి మండిపాటు

**మచిలీపట్నం** మచిలీపట్నంలో జిల్లా అభివృద్ధి, సమన్వయం పర్యవేక్షణ కమిటీ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పై ఎంపీ బాలశౌరి ఆగ్రహం వ్యక్తం చేసారు. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య భవన నిర్మాణానికి యూనియన్ బ్యాంకు 40 కోట్ల రూపాయలు కేటాయించి సంవత్సర కాలం గడిచినా మున్సిపల్ అధికారులు స్పందించలేదు. మునిసిపల్ కమిషనర్ అశ్రద్ధ,అనాలోచిత చర్యల వల్ల రాష్ట్ర మొత్తం ప్రభుత్వంపై వేరే విధంగా ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు.

భవన నిర్మాణసాధన కమిటీ సభ్యులు కేంద్ర ప్రజా ప్రతినిధులకు ప్రతిపక్ష పార్టీలకు అర్జీలు ఇస్తున్నారు. నేను మచిలీపట్నం వచ్చిన ప్రతిసారి అర్జీలు తీసుకువచ్చి ఇస్తుంటే ఏం సమాధానం చెప్పాలి. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య జాతీయ స్థాయిలో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మహనీయమైన వ్యక్తి. మున్సిపల్ కమిషనర్ కౌన్సిల్ అజెండాలో తీర్మానం ప్రవేశపెట్టలేని స్థితిలో ఉన్నారా అని ప్రశ్నించారు. కనీసం వారికి సమాధానం చెప్పే స్థితిలో మున్సిపల్ కమిషనర్ లేకపోవటంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రతిపాదనలు పంపిన తర్వాత ఎన్ని భవన నిర్మాణాలకు మున్సిపల్ కౌన్సిల్ అప్రూవల్ ఇచ్చింది ఎందుకు భోగరాజు పట్టాభి సీతారామయ్య భవన నిర్మాణానికి అప్రూవల్ ఇవ్వలేకపోవటానికి గల కారణాన్ని సవివరంగా రాతపూర్వకంగా సమాధానం ఇవ్వాలనిఎంపి ఆదేశించారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న భాస్కరరావు

**నల్గొండ :** మిర్యాలగూడ సిట్టింగ్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు ప్రచారంలో ముందున్నారు.ఊరూరా గడప గడపకి తిరుగుతూ తను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చెబుతూ మరో సారి తనను గెలిపించాలని ప్రజలను కోరుతూ ప్రచారాన్ని కొనసాగిస్తున్న నల్లమోతు భాస్కరరావు.నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ మండలంలోని ఆళ్లగడప, రాయిని పాలెం, జాలు బాయి తండా పలు గ్రామాలు తిరుగుతూ తను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాకే మిర్యాలగూడ నియోజకవర్గ ఎంతో అభివృద్ధి చెందిందని గత పాలకులు చేయలేని అభివృద్ధి మన ప్రభుత్వంలో చేసి చూపించామని నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు ప్రజలకు అన్ని విధాల అందుతున్నాయని అన్నారు. ఇవాళ తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే రైతులకు 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా, వృద్ధాప్య పింఛన్లు ,ఆసరా పింఛన్లు ఇలా పథకాలలో దేశంలోనే మనం ముందున్నామని చెప్పుకోచ్చారు.ప్రజలు కూడా అభివృద్ధి వైపే వుంటారని ఆయన అన్నారు.కెసిఆర్ రైతు పక్షపాతి బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో పథకాలు పెట్టారని కెసిఆర్ వల్లే తెలంగాణ అభివృద్ధి చెందిందని.కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ లేని ఆరు పథకాలు ప్రవేశపెడతామని అంటున్నారు. కర్ణాటకలో కూడా ఇవే పథకాలు అమలు చేసి ప్రభుత్వం ఏర్పడ్డాక అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఏంటో ప్రజలు చూస్తున్నారని కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మడానికి సిద్ధంగా లేరని చెప్పుకొచ్చారు. ప్రజలకు తెలుసు ఇవాళ రాష్ట్రంలో ఎవరు అభివృద్ధి చేశారని. రేపు నవంబర్ 30 వ తారీఖున తమ ఓటు ద్వారా ప్రజలు వారికి బుద్ధి చెబుతారని సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు.

## ఇచ్ఛాపురంలో సామాజిక సాధికార బస్సు యాత్ర

**విశాఖపట్నం** ఉత్తరాంధ్ర వేదికగా వైసీపీ మరో ప్రతిష్టాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. శ్రీకాకుళం ఇచ్ఛాపురం నుంచి వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్రను వైసీపీ నేతలు ప్రారంభించా రు. ఇచ్ఛాపురంలో మంత్రి బొత్స సత్యనారాయణ జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైవీ సుబ్బారెడ్డి, మంత్రులు బొత్స సత్యనారాయణ, మేరుగ నాగార్జున, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే వి.కళావతి, గొర్లె కిరణ్ కుమార్, ఎమ్మెల్సీలు దువ్వాడ శ్రీనివాస్, వరదు కల్యాణి పాల్గొన్నారు.వైసీపీ పథకాలను విస్తృత స్థాయిలో ప్రచారం చేసేందుకు ఈ బస్సు యాత్రను ప్రధాన అస్త్రంగా మార్చుకునేలా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఈ బస్సు యాత్ర సాగనుంది.

## గ్యాస్ సిలిండర్ పేలి పూరిళ్లు ధ్వంసం

**వినుకొండ** గుంటూరు జిల్లా వినుకొండ మండలం అందుగుల కొత్తపాలెంలో గ్యాస్ సిలిండర్ పేలి ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గ్యాస్ సిలిండర్ పేలడంతో పక్కనే ఉన్న రెండు పూరి ఇళ్లకు నిప్పు అంటుకుని మొత్తం మూడిళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. భారీగా ధన నష్టం ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. గ్యాస్ లీకేజీ కావడంతో ప్రాణ భయంతో ఇంట్లోని వారంతా బయటకు పరుగులు తీయడంతో ప్రాణ నష్టం తప్పినట్లు తెలిసింది.

## దుర్గం చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య

**మాదాపూర్** తండ్రితో గొడవపడి తీవ్ర మనస్థాపం చెందిన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. గాజులరామారంలో నివాసం ఉంటున్నసంపత్ కుమార్ (45) క్యాబ్ డ్రైవర్గా చేస్తు జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 24వ తేదీన తండ్రికి సంపత్ రావుకు మధ్యలో క్యాబ్ విషయమై గొడవ జరిగింది. దీంతో తీవ్ర మనస్థాపంతో ఈ నెల 25వ తేదీన ఉదయం మాదాపూర్లోని దుర్గం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సంపత్ క్యాబ్ డ్రైవర్గా పనిచేస్తున్న కంపెనీలో కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బంపదు తలెత్తి ఉండవచ్చన్న కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు.

## ఏసీబీ వలలో అవినీతి జూనియర్ అసిస్టెంట్

**నంద్యాల** నంద్యాల జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు జరిపారు. రుద్రవరం మండలం చిత్తరేనిపల్లె గ్రామం రైతు చెన్నప్ప తన పొలము చుక్కల భూమి నుండి తొలగించాలని గత నాలుగు నెలల క్రితం జిల్లా కలెక్టర్ విన్నవించగా సంబంధిత జిల్లా రిజిస్టర్ కార్యాలయానికి ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్ ఆదేశించినా కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ రెడ్డి తనకు 30 వేలు ఇస్తే పని జరుగుతుందని రైతు కు చెప్పడంతో అంత ఇచ్చుకొలేనని20 వేలకు ఒప్పుకున్నారు.

డబ్బు సర్దుబాటు కాకపోవడంతో 5 వేలు ఇస్తానని చెప్పడంతో డబ్బు నా డ్రైవర్ ప్రకాష్ కు ఇవ్వాలని చెప్పడంతో డబ్బును కార్యాలయం ఎదురుగా వున్న కూల్ డ్రింక్ దుకాణంలో ఇవ్వాలని చెప్పడంతో రైతు డ్రైవర్ కు 5 వేలు ఇస్తుండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ దాడుల్లో ఎసిబి డిఎస్పీ వెంకటాద్రి సిఐ కృష్ణయ్య లు పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు లంచం అడిగితే ఎసిబి నీ ఆశ్రయించాలని పేర్కొన్నారు.

## భారత్‌కు ఇజ్రాయెల్ పెద్ద ఫిట్టింగ్ ..

**న్యూ ఢిల్లీ :** ఇజ్రాయెల్, హమాస్ (పాలస్తీనా మిలిటెంట్ గ్రూపు) మధ్య జరుగుతున్న యుద్ధంలో.. భారత్ ఇప్పటికే హమాస్ దాడుల్ని ఖండించి, ఇజ్రాయెల్‌కు పూర్తి మద్దతు తెలిపింది. ఇందుకు ఇజ్రాయెల్ భారత్‌కు కృతజ్ఞతలు తెలపడంతో పాటు.. హమాస్‌కు వ్యతిరేకంగా గళమెత్తినందుకు ప్రశంసించింది. ఇప్పుడు లేటెస్ట్‌గా మరో ఫిట్టింగ్ పెట్టింది. అమెరికా, కెనడాలతో పాటు ఇతర దేశాలు చేసినట్లుగా.. హమాస్‌ను ఉగ్రవాద సంస్థగా గుర్తించాలని, ఆ సమయం ఇప్పుడు ఆసన్నమైందని భారత్‌ను కోరింది. ఈ మేరకు మన దేశంలో ఉన్న ఇజ్రాయెల్ రాయబారి నవోర్ గిలాన్ కీలక వ్యాఖ్యలు చేశారు.“ముఖ్యమైన దేశాలు మాకు మద్దతు తెలుపుతున్నాయి. అవన్నీ ప్రజాస్వామ్య దేశాలు. ఇప్పుడు భారత్ కూడా హమాస్‌ను అధికారికంగా ఉగ్రవాద సంస్థగా ప్రకటించాల్సిన సమయం ఆసన్నమైందని నేను భావిస్తున్నాను” అని ఓ మీడియా సమావేశంలో గిలోన్ చెప్పారు. ఇప్పటికే అమెరికా, కెనడా, యూరోపియన్ యూనియన్‌తో పాటు అనేక దేశాలు హమాస్‌ను ఉగ్రవాద సంస్థగా గుర్తించాయని తెలిపారు. తాము ఇప్పటికే ఈ అంశంపై భారత్‌లో సంబంధిత అధికారులతో మాట్లాడామని, హమాస్ గురించి ఇక్కడి అధికారులతో మాట్లాడటం ఇదే మొదటిసారి కాదని అన్నారు.

ఇప్పటికీ చర్చలు స్నేహపూర్వకంగానే జరుగుతున్నాయని పేర్కొన్నారు. రెండు దేశాలు ఈ ఉగ్రవాద ముప్పును అర్థం చేసుకున్నాయని తాను భావిస్తున్నానని, ఉగ్రవాద కార్యకలాపాలతో పాటు ఇతర వ్యూహాత్మక విషయాల్లోనూ తాము ఒకే రకమైన అభిప్రాయాన్ని కలిగి ఉన్నామని ఆయన చెప్పుకొచ్చారు.ఇదిలావుండగా.. అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపుదాడులు చేయడంతో 1400 మందికి పైగా ఆ దేశస్తులు మరణించారు. అంతేకాదు.. భూమి, వాయు, జల మార్గాల ద్వారా హమాస్ యోధులు ఇజ్రాయెల్‌లోకి చొరబడి.. వందలాది మందిని బందీలుగా గాజాకు తీసుకెళ్లారు. దీంతో.. ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు దిగింది. మొత్తం హమాస్‌ని సర్వనాశనం చేయాలన్న ఉద్దేశంతో గాజాలో బాంబుల వర్షం కురిపిస్తోంది. గ్రౌండ్ ఆపరేషన్స్ కూడా మొదలుపెట్టారు. అటు.. హమాస్ దాడులు చేసిన వెంటనే భారత్ వాటిని ఖండించడం, ఇజ్రాయెల్‌కు మద్దతు తెలపడంతో గిలోన్ భారతదేశాన్ని ప్రశంసించారు. ప్రపంచంలో చాలా స్పష్టమైన ప్రకటనతో వచ్చిన మొదటి నాయకుల్లో ప్రధాని మోదీ ఉన్నారన్నారు. భారత్ తమకు మిత్రదేశమని పేర్కొన్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్-పాలస్తీనా విషయంలో తమ వైఖరి స్థిరంగా ఉందని భారత్ ఇటీవల స్పష్టం చేసింది.

## పోలీసు ఓపెన్ హౌస్ కార్యాక్రమాన్ని ప్రారంభించిన ఎస్పీ

**ఏలూరు** పోలీసులు వినియోగించే ఆయుధాలపై అవగాహన కల్పించేలా పోలీస్ శాఖ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.పోలీస్ అమర వీరుల వారోత్సవాలను పురస్కరించుకొని పోలీసు ఆయుధాల ప్రదర్శన ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ ను ఏలూరులో ఏర్పాటు చేశారు.ఈ ఎగ్జిబిషన్ పు ఏలూరు జిల్లా ఎస్పి డి మేరీ ప్రశాంతి ప్రారంభించారు.పోలీసులు విధి నిర్వహణలో వాడే ఆయుధాల గురించి విద్యార్థులు తెలుసుకోవడం ఎంతో అవసరమని చెప్పారు.జిల్లా పోలీసు కార్యాలయం వద్ద గల పేరడ్ గ్రౌండ్ మైదానంలో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ ను విద్యార్థులు తిలకించి పోలీసుల ఆయుధాలపై అవగాహన పెంచుకున్నారు.ఎస్పీ మాట్లాడుతూ... పోలీసులు విధి నిర్వహణలో వినియోగించే ఆయుధాలపై విద్యార్థులకు, ప్రజలకు తెలియజేయడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# బీఆర్ఎస్ కాంగ్రెస్

ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ పోటీ చేస్తానని కోమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారం మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. మరో వైపు పార్టీలో మరోసారి చేరబోతున్న రాజగోపాల్ రెడ్డి గజ్వేల్ లో కేసీఆర్ పై పోటీ చేయడానికి సిద్ధమని ప్రకటించారు. ఆయన కావాలని అన్నారో కాంగ్రెస్ హైకమాండ్ కు అలాంటి ఆలోచన ఉందో స్పష్టత లేదు.

### హై ప్రొఫైల్ నియోజకవర్గాలుగా మారనున్న గజ్వేల్, కామారెడ్డి

తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఎప్పుడూ సేఫ్ గేమ్ ఆడతారు. కానీ.. తప్పించుకోలేని పరిస్థితిని హైకమాండ్ సృష్టిస్తోందని అంటున్నారు. ఓ రకంగా మగ్గురు అగ్రనేతలకు అగ్నిపరీక్షే. అగ్రనేతలపై అగ్రనేతలు పోటీ పడితే ముఖాముఖి తేల్చుకున్నట్లు అవుతుంది. ఆ నియోజకవర్గాలు అందరి దృష్టిని ఆకర్షిస్తాయి. అక్కడి పోరాటం రాష్ట్ర స్థాయి ఎన్నికలపై కూడా ప్రభావం చూపుతుంది. అందుకే తెలంగాణ ఎన్నికల్లో పోటీ పడేవారి కాంబినేషన్లు సంచలనం సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## భారత్, కెనడా వివాదం

కెనడాలో రద్దు చేసిన భారత వీసా సేవలను పునరుద్ధరించింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు కెనడా పేర్కొంది. కెనడాలో భారత వీసా సేవలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ఒట్టావాలోని భారత హై కమిషన్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కెనడా ప్రభుత్వం ఇటీవల చేసిన ఏర్పాట్లు, భద్రతా చర్యలపై సమీక్ష నిర్వహించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దాదాపు నెల రోజుల తర్వాత ఈ వీసాల పునరుద్ధరణను అక్టోబర్ 26 వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు వెల్లడించింది. ఎంట్రీ వీసా, బిజినెస్ వీసా, మెడికల్ వీసా, కాన్ఫరెన్స్ వీసా సర్వీసులను పునరుద్ధరిస్తున్నట్టు భారత హై కమిషన్ కార్యాలయ ప్రతినిధి తెలిపారు.భారత హై కమిషన్ విడుదల చేసిన ప్రకటనను కెనడా స్వాగతించింది. ప్రస్తుతం 2 దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో భారత్ ఈ నిర్ణయం తీసుకోవడం సానుకూల సంకేతమని కెనడా ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ తాజాగా స్పందించారు. భారత్‌తో దౌత్యపరంగా నెలకొన్న పరిస్థితులు చాలా మందిని తీవ్ర భయాందోళనకు గురి చేశాయని మార్క్ మిల్లర్ పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులు నెలకొన్న సమయంలో వీసా సేవలను నిలిపివేయడం అనేది మొదటి నిర్ణయం కాకూడదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఏడాది జులైలో కెనడాలోని ఓ గురుద్వారా వద్ద ఖలిస్థాన్ వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య జరిగింది. అయితే ఈ ఘటన వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆ దేశ పార్లమెంటులో తీవ్ర ఆరోపణలు చేయడం రెండు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులకు కారణం అయింది. ఈ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలోనే కెనడాలో భారత్ జారీ చేస్తున్న వీసాలను నిలిపివేస్తూ భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. భారత హై కమిషనర్‌ను కెనడా బహిష్కరించగా కెనడా హై కమిషనర్‌ను భారత్ బహిష్కరించింది. దీంతోపాటు భారత్‌లో అధికంగా ఉన్న కెనడా దౌత్య అధికారులను వెంటనే వెనక్కి రప్పించాలని కెనడాకు భారత్ అల్టిమేటం జారీ చేసింది.

## మేడిగడ్డ కేసీఆర్ తలరాతను మార్చనుందా.?

ఊతమిచ్చేలా మేడిగడ్డ కుంగడం తో ఏమీ చెయ్యాలో పాలుపోని స్థితిలో కేసీఆర్ ఉన్నారు. అయితే ఈ విషయాన్ని మీడియాలో రాకుండా జాగ్రత్త పడిన కేసీఆర్ సోషల్ మీడియాలో మాత్రం అడ్డుకోలేకపోయారు. ఇక దీనిపై కుట్ర కోణం ఉందంటు ఇంజినీరింగ్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. దీనిపై ఇప్పటికే భూపాలపల్లి ఎస్పీ మావోల చర్య కాదని తేల్చి చెప్పారు. ఇంత వరకు బాగానే ఉన్నా ఈ ఫిర్యాదు చేయడం, దీనిలో కుట్ర కోణం ఉందన్న విషయాన్ని జనంలోకి తీసుకెళ్లేందుకు కేసీఆర్ తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. ఇది ఇప్పుడు మీడియాలో ప్రధాన అంశంగా మారింది. అయితే నాణ్యతా లోపం కారణంగానే బ్యారేజీ కుంగిపోయిందని రిటైర్డ్ ఇంజినీర్లు అభిప్రాయ పడుతున్నారు. ఈ ఘటనపై కేంద్రం దాని పరిధిలోని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారటీ ఛైర్మన్ అనిల్ జైన్ నేతృత్వంలోని ఆరుగురు నిపుణుల బృందాన్ని తనిఖీ కోసం పంపింది. క్షేత్ర స్థాయిలో ఈ బృందం పరిశీలన చేసింది. కేంద్రానికి నివేదిక ఇవ్వనుంది. ఘటన జరిగిన 24 గంటల తర్వాత మహదేవపూర్ పోలీస్ స్టేషన్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు రవికాంత్ ఫిర్యాదు చేశారు. భారీ శబ్దం వచ్చిన తర్వాత వెళ్లి చూస్తే 21 నంబరు పిల్లరు కుంగిపోయినట్లు తేలిందని ఏఈఈ పేర్కొన్నారు. ప్రభుత్వమే ఒత్తిడి చేసి ఈ ఫిర్యాదు చేయించింది అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో చిక్కులు వస్తాయనే ఇలా చేసింది అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరి కేంద్ర బృందం ఇచ్చే రిపోర్టు ఎలా ఉందనుందో వేచి చూడాల్సిందే.

# కేసీఆర్‌పై పోటీకి సై

న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు అన్ని పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ వేగంగా పావులు కదుపుతున్నాయి. ఈ నేపథ్యంలో మరో నెల రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుండగా కొత్త పొడుపులు తెరపైకి వస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టులతో పొత్తు చర్చలు జరుపుతుండగా సీట్ల సర్దుబాటు విషయమై తీవ్ర కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. రేపోమాపో ఆ రెండు పార్టీల పొత్తు, సీట్ల సర్దుబాటుపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఇక బీజేపీ కూడా జనసేనతో పొత్తు పెట్టుకునేందుకు సిద్ధమైంది. ఇప్పటికే కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో కిషన్ రెడ్డి, పవన్ కళ్యాణ్ చర్చలు జరిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని సీట్లు సర్దుబాటు చేసుకోవాలని అమిత్ షా వారికి సూచించారు. ఈ నేపథ్యంలో ఆ రెండు పార్టీల పొత్తుపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ వ్యవహారశైలిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన రేవంత్ బృందం ఆ తర్వాత ఢిల్లీలో మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. జనసేన- బీజేపీ పొత్తును ఏ విధంగా చూస్తారని ఓ మీడియా ప్రతినిధి రేవంత్‌ను ప్రశ్నించగా 'ఎట్ల చూస్తరు'.. 'ఏం జరుగుతుందో అట్లనే చూస్తున్నా.' అని సమాధానమిచ్చారు. ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్‌ను కూడా కలుపుకుంటే బాగుంటుందని బీజేపీకి రేవంత్ ఉచిత సలహా ఇచ్చారు.ఇక సంక్షేమ పథకాల నగదు బదిలీ ప్రక్రియను పూర్తి చేయాలని నోటిఫికేషన్ ముందే పూర్తి చేయాలని బుధవారం తాము ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని చెప్పారు. దాన్ని తప్పుగా ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ నేతలు పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు. తెలంగాణలో రిటైర్డ్ అధికారులను తక్షణమే తొలగించాలని కూడా సీఈసీని కోరామన్నారు. 'రిటైర్డ్ అధికారులతో నయా రాజాకార్ ఆర్మీని కేసీఆర్ నియమించుకున్నారు. కొందరు అధికారులు బీఆర్ఎస్ ఎన్నికల నిర్వహణ టీమ్‌లా పనిచేస్తున్నారు. డీజీపీ అంజనీ కుమార్, సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రను బదిలీ చేయాలని కోరాం. పారదర్శకంగా ఎన్నికల నిర్వహించాలని మేం చెబుతుంటే బీఆర్ఎస్ మాపై విష ప్రచారానికి దిగింది. సంక్షేమ పథకాల చెల్లింపులు నవంబర్ 2 లోగా విడుదల చేయాలి. ఇది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నిర్దిష్టమైన డిమాండ్. ఒకవేళ కేసీఆర్ చెల్లింపులు వాయిదా వేస్తే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెల్లిస్తుంది. కాంగ్రెస్‌ను బూచిగా చూపి కేసీఆర్ చెల్లింపులు ఆపాలని చూస్తున్నారు. కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారం చేసినా బీఆర్ఎస్‌ను ఓటమి నుంచి ఎవరూ కాపాడలేరు. మళ్లీ కేసీఆర్ మాయలో పడేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరు. నాణ్యతాలోపం వల్లే మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోయాయి. కుట్ర కోణాన్ని తెరపైకి తెచ్చి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోంది. క్రిమినల్ కేసులు పెట్టి విచారిస్తే తప్ప అసలు విషయం బయటకు రాదు. డ్యామ్ సేఫ్టీ అధికారులు నివేదికను బయటపెట్టడం లేదు. కేంద్రానికి బీఆర్ఎస్‌కు ఉన్న లాలూచీ ఏంటి? కేంద్రానికి ప్రొటెక్షన్ మనీ చెల్లించారు కాబట్టే రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలపై చర్యలు తీసుకోవడంలేదు.' అని రేవంత్ విమర్శించారు.కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌పై పోటీ చేసే అంశంపైనా రేవంత్ స్పందించారు. కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశిస్తే తప్పకుండా కేసీఆర్‌పై పోటీ చేస్తానని చెప్పారు. అంతిమంగా బీఆర్ఎస్ పార్టీని గద్దెదించి తాము అధికారంలోకి రావటమే లక్ష్యమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎం అభ్యర్థిని పార్టీ నిర్ణయిస్తుందన్నారు.

## టీడీపీ క్యాడర్ కేసులకు భయపడొద్దు

వెళ్లే వాళ్లం, ఈసారి ఒక్కదాన్నే వెళ్లాల్సి వచ్చిందన్నారు. చంద్రబాబును నిర్బంధించి 48 రోజులైందని, మనవడు దేవాన్ష్ ను చూసి కూడా 48 రోజులైందన్నారు. ఎన్టీఆర్ తో పాటు చంద్రబాబు కూడా తిరుమలను అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. ప్రతీ జిల్లా ఇండస్ట్రియల్ హబ్ గా చేయాలని చంద్రబాబు అనుకున్నారని తెలిపారు.అనంతపురంలో కియా, తిరుపతిలో హార్డ్ వేర్ కంపెనీలు తెచ్చారని, ఇప్పుడు అవన్నీ ఎక్కడకు పోయాయని భువనేశ్వరి ప్రశ్నించారు. అవన్నీ ఇప్పుడు ఇతర రాష్ట్రాలకు వెళ్లి అక్కడి వారికి ఉపాధి కల్పిస్తున్నాయన్నారు. మనకు రావాల్సిన ఉద్యోగాలు ఇతర రాష్ట్రాలకు పోతున్నాయనేదే తన బాధ అన్నారు. 30 ఏళ్లుగా నడుస్తున్న అమరరాజా బ్యాటరీస్ సంస్థను ఇబ్బందులు పెడితే ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయారన్నారు. తాను కూడా హెరిటేజ్ సంస్థ ఏపీతో పాటు తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో నడుపుతున్నానని, అక్కడి ప్రభుత్వాలు ఎంతో సహకరిస్తున్నాయన్నారు. వాళ్లు ఏనాడో మమ్మల్ని హింస, భయపెట్టలేదన్నారు.ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఐఎస్బీ సంస్థను తెచ్చారు, ప్రభుత్వానికి కోటాలో ఒక్క సీటు కూడా ఇవ్వమని చెప్పినా అంగీకరించడంతో హైదరాబాద్ లో పెట్టారన్నారు. నాలుగేళ్లలో తిరుపతిలో ఏ ఒక్క సంస్థ అయినా వచ్చిందా అని ప్రశ్నించారు. ఎస్వీ వర్శిటీలో విద్యార్థి నేతగా చంద్రబాబు రాజకీయ జీవితం ప్రారంభించారని, ఇప్పుడు టీడీపీ, జనసేన నేతల్ని ప్రభుత్వం పోలీసుల సాయంతో ఇబ్బందులు పెడుతోందని భువనేశ్వరి ఆరోపించారు. ఏపీలో గొప్పతనం అరెస్టులు, కేసులు, హింస మాత్రమేనన్నారు. అరెస్టు తర్వాత తన కోసం చనిపోయిన వారి కుటుంబాల్ని పరామర్శించి ధైర్యం చెప్పమని చంద్రబాబు తనకు చెప్పారన్నారు. మనలో ఎన్టీఆర్ పౌరుషం,చంద్రబాబు క్రమశిక్షణ ఉంది. కాబట్టి స్వాతంత్ర్యం కోసం పోరాడదామని, అక్రమ కేసుల్ని ఎదుర్కొందామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# కేసీఆర్ దమ్మేందో దేశం మొత్తం చూసింది

అంటూ రేవంత్ రెడ్డికి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. రాజకీయమంటే ఇలాంటి సవాళ్లు విసరమేనా అని ప్రశ్నించారు. ఉద్యమం ప్రారంభించినప్పుడు తెలంగాణ మొత్తం పక్షిలా ఒకడినే తిరిగానని కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ వచ్చేది లేదు సచ్చేది లేదని హేళన చేశినట్టు చెప్పుకొచ్చారు. ఉద్యమంలో నిజం ఉంది కాబట్టి తెలంగాణ వచ్చిందని తెలిపారు. పదేళ్ల కింద పాలమూరు పరిస్థితి ఎలా ఉండేదో అందరూ చూశారన్నారు. నీళ్లు లేక వాగులు దుమ్ములేచిపోయాయని తాగునీళ్ల కోసం ఆడపడుచులు బిందెలు పట్టుకుని కిలోమీటర్లు నడిచిన రోజులు గుర్తులేదా అంటూ నిలదీశారు. ఆ కష్టాలు తీరాలని కొట్లాడినప్పుడు ఈ సిపాయిలందరూ ఎక్కడున్నారు అంటూ ప్రశ్నించారు కేసీఆర్. ఇప్పుడు డిండి ప్రాజెక్టును కట్టుకుని నీటి కటకటను దూరం చేసుకున్నామని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే పాలమూరు ప్రాజెక్టుతో ప్రతీ ఎకరాకు నీళ్లిద్దమనుకుంటే 192 కేసులేసి అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీ నేతలేనని కేసీఆర్ చెప్పుకొచ్చారు. ఇక అవన్నీ ఈ మధ్యే క్లియర్ అయ్యాయని పాలమూరుతో పాటు అప్పర్ ప్లాటో కూడా నిర్మిస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇచ్చి తాగు నీటి కష్టాలు కూడా తీర్చామని కేసీఆర్ చెప్పుకొచ్చారు. ఆనాడు నీళ్లు ఇవ్వకపోతే ఓట్లు అడగమని చెప్పిన ఏకైక సీఎం తానే అని చెప్పుకొచ్చారు కేసీఆర్.ఈ పదేళ్లలో తెలంగాణను ఎన్నో రంగాల్లో అభివృద్ధి చేసుకుని దేశానికి మోడల్‌గా తీర్చిదిద్దనట్టు చెప్పుకొచ్చారు కేసీఆర్. అలాంటిది కొడంగల్‌కు రా, కొడవలి పట్టుకుని రా అంటూ తనకు సవాళ్లు విసురుతున్నారంటూ రేవంత్ రెడ్డిపై సెటైర్లు వేశారు కేసీఆర్. కేసీఆర్ దమ్మేందో ఇండియా మొత్తం చూసిందని చెప్పుకొచ్చారు. కళ్ల ముందు కనపడుతున్న జనమే తన దమ్ము అని తెలిపారు. ఈ దమ్ము తలుచుకుంటే దుమ్ముల కొట్టుకుపోతారని హెచ్చరించారు. నవంబర్ 30 తారీఖున దుమ్ము రేగాలని ప్రజలకు సూచించారు కేసీఆర్. ఇక దేశం మొత్తంలో 24 గంటల కరెంట్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒకటేనని చెప్పుకొచ్చారు కేసీఆర్. ప్రధాన మంత్రి రాష్ట్రంలో కూడా 24 గంటల కరెంట్ ఇవ్వట్లేదని తెలిపారు. అయితే తెలంగాణలో 24 గంటల కరెంట్ ఇస్తామంటే ఆనాడు జానారెడ్డి గజం ఎత్తు ఎగిరిందని గుర్తు చేశారు కేసీఆర్. నిజంగా 24 గంటలు ఇస్తే తాను బీఆర్ఎస్ కండువా పట్టుకుని ప్రచారం చేస్తా అన్నట్టు తెలిపారని కానీ ఆ తర్వాత పారిపోయారని వివరించారు. ఇక రైతు బంధును పుట్టించిందే బీఆర్ఎస్ పార్టీ అని కేసీఆర్ వివరించారు. గతంలో ఎవరైనా రైతు బంధు అనే పథకాన్ని ఆలోచించారా అని ప్రశ్నించారు. దాంతో పాటు దళిత బంధు పథకాన్ని కూడా తీసుకొచ్చింది కూడా కేసీఆరేనని చెప్పుకొచ్చారు. మరోవైపు ధరణిని తీసుకొచ్చి రైతుల భూములకు భద్రత కల్పించామని వివరించారు. రైతు బంధు నుంచి పంట పైసలు ఖాతాల్లో పడే వరకు అన్నింటికీ ధరణితో లింక్ అయ్యే నడుస్తోందని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ధరణిని తీసేస్తే మళ్లీ పాత రోజులే వస్తాయని వివరించారు. ధరణిని బంగాళాఖాతంలో పడేస్తామని చెప్తున్న కాంగ్రెస్ నేతలకు నవంబర్ 30న దమ్ము చూపించాలని కేసీఆర్ పిలుపునిచ్చారు.

## పేదోడి విజయానికి బాటలు వేయాలి

ప్రతిధ్వనించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. సామాజిక సాధికార యాత్ర ద్వారా పేదవాడి విజయానికి బాటలు వేయాలన్నారు వైయస్ జగన్.

## తెలంగాణ ఎన్నికల్లో వారిదే కీలక పాత్ర

పోలిస్తే ఎప్పుడూ ప్రత్యేకమే. అలాంటి ఓటర్లు తెలంగాణలో లక్షల్లో ఉన్నారు. వారు తొలిసారిగా ఓటు హక్కు నమోదు చేయించుకున్నారు. తాజా ఓటర్ల జాబితా మేరకు రాష్ట్రంలో 18–19 ఏళ్ల మధ్య వయసున్న ఓటర్లు 8.11 లక్షల మంది ఉన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబరు మధ్య వీరిలో 66 శాతం మంది కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. అంటే ఏకంగా 5.32 లక్షల మంది కొత్తగా నమోదు చేసుకోవడం గమనార్హం. గతంలో అర్హత ఉన్న ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి ఇబ్బంది పడాల్సి వచ్చేది. మీ సేవా కేంద్రాలు, ఇంటర్నెట్ సెంటర్లకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చేది. ఈ తంతంగం అంతా ఎందుకు అనుకుని చాలా మంది అర్హులు ఓటు నమోదు చేసుకునే వారు కాదు. దీనికి తోడు ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమాలు తక్కువగా ఉండేవి. ఎంతో మంది నిరక్షరాస్యులు ఓటు హక్కు పొంద లేకపోయారు. అయితే ఈసారి ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ఆలోచించింది. అర్హత ఉన్న వారు ఓటు హక్కు పొందే మార్గాలను ఓటర్ల దరికి చేర్చింది. ఇంటి వద్ద కూర్చుని సెల్‌ఫోన్లో దరఖాస్తు చేసుకునేలా ఏర్పాట్లు చేసింది. చేతిలో స్మార్ట్ ఫోన్ ఉండి, ఓటు హక్కుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా సీ–విజిల్ మొబైల్ యాప్‌ను తీసుకొచ్చింది. అంతే కాకుండా ట్విటర్, ఫేస్‌బుక్, వాట్సప్, యూట్యూబ్‌లలో విస్తృత ప్రచారం కల్పించింది. ఓటు హక్కు ఎలా పొందాలో సూచించే వెబ్‌సైట్లతోపాటు యూట్యూబ్‌లోనూ తెలుగులో వివరించే వీడియోలుగా అందుబాటులోకి వచ్చాయి. ఈ అవకాశాలను చక్కగా వినియోగించుకున్న యువతీ, యువకులు పెద్ద ఎత్తున ఓటర్లుగా మారారు.

### ఫలితాలను డిసైడ్ చేసేది వాళ్లే

గత ఎన్నికల్లో తెలంగాణలో 15 నియోజకవర్గాల్లో తక్కువ ఓట్ల మెజారిటీతో అభ్యర్థుల భవిత తారుమారైంది. వీటిలో ఎక్కువగా 3 వేల నుంచి 5 వేల ఓట్ల తేడా ఉన్నవే. ఈ సారి యువత భారీగా ఓట్లు నమోదు చేసుకోవడంతో ఆసక్తి ఏర్పడింది. కొత్తగా ఓటు వచ్చిన యువత ఎటువైపు మొగ్గుచూపుతుందో అనే చర్చ విస్తృతంగా నడుస్తోంది. కొన్నిచోట్ల గెలుపోటములను యువ ఓటర్లే శాసించే స్థాయిలో ఉన్నారు. ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాల్లోని నియోజకవర్గాల్లో యువ ఓటర్లు పెద్ద ఎత్తున ఉన్నారు. దాంతో రాజకీయ పార్టీలు కొత్త ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. యువజన సంఘాలను ఏర్పాటు చేసి, యూనివర్సిటీలు, ఇంజినీరింగ్, మెడికల్, ఫార్మా కళాశాలలున్న ప్రాంతాల్లో ప్రచారం ప్రారంభించాయి.

### 18-19 ఏళ్ల ఓటర్లు ఎంత మంది ఉన్నారంటే


రాష్ట్రంలో యువ ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. జనవరి 5 నాటికి 18–19 ఏళ్ల మధ్య ఉన్న ఓటర్లు 2,78,650 మంది ఉండగా అక్టోబర్ నాటికి ఆ సంఖ్య 8,11,640కి చేరింది. ఇందులో యువతులు 3,45,471 మంది ఉండగా యువకులు 4,66,067 మంది ఉన్నారు. ట్రాన్స్‌జెండర్ ఓట్లు 102 ఉన్నాయి.

## వైఎస్ఆర్టీపికి 'బైనాక్యులర్' గుర్తు కేటాయించిన ఈసీ

పోటీ చేసేందుకు వీలుగా తమకు ఉమ్మడి గుర్తు కేటాయించాలని వైయస్సార్టీపీ ఈసీని ఇటీవల కోరింది. ఈ క్రమంలో రిజిస్టర్డ్ పార్టీగా ఉన్న వైయస్సార్ తెలంగాణ పార్టీ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న కేంద్ర ఎన్నికల సంఘం పేరా 10బీ కింద అనుమతిస్తూ ఈ పార్టీకి ఉమ్మడి గుర్తును కేటాయించింది. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో వైయస్సార్టీపీ అభ్యర్థులకు బైనాక్యులర్ గుర్తును ఉమ్మడిగా కేటాయించింది. నిర్దిష్ట నిబంధనలకు లోబడి ఆ పార్టీ అభ్యర్థులకు బైనాక్యులర్ గుర్తును కేటాయించాలని ఎన్నికల సంఘం.. రిటర్నింగ్ అధికారులను ఆదేశించింది. అయితే, ఆ పార్టీ అభ్యర్థులు పోటీలో లేని నియోజకవర్గాల్లో మాత్రం ఇతర అభ్యర్థులు ఎంచుకునేలా ఫ్రీ సింబల్స్ జాబితాలో బైనాక్యులర్ గుర్తు అందుబాటులో ఉంటుందని ఈసీ స్పష్టం చేసింది.ఒకవేళ పార్టీ కనీసం 5 శాతం స్థానాల్లో అభ్యర్థులను నిలపకపోతే మాత్రం ఉమ్మడి గుర్తు అందుబాటులో ఉండదని ఈసీ పేర్కొంది. రాష్ట్రానికి సంబంధించి మరి కొన్ని రిజిస్టర్డ్ పార్టీలకు కూడా కేంద్ర ఎన్నికల సంఘం ఉమ్మడి గుర్తు కేటాయించింది. ఆజాద్ పార్టీకి సీసీటీవీ కెమెరా గుర్తును, విద్యార్థుల రాజకీయ పార్టీకి బ్యాట్ గుర్తు, జన శంఖారావం పార్టీకి లేడీస్ ఫింగర్ గుర్తును కేటాయించింది. కాగా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి వెళ్లాలని మొదట నిర్ణయించినప్పటికీ.. ఆ తర్వాత ఆ పార్టీ సానుకూలంగా స్పందించలేదని వైఎస్ షర్మిల తెలిపిన విషయం తెలిసిందే. ఓట్లు చీలకుండా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీతో కలిసి వెళ్లాలని అనుకున్నామని కానీ ఇప్పుడు మాత్రం ఒంటరిగానే వైయస్సార్టీపీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని షర్మిల స్పష్టం చేశారు. తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లోనూ పోటీ చేస్తామని తెలిపారు.

## శిల్పారామంలో అల్ ఇండియా శారీ మేళ

**– ఆకట్టుకున్న భరతనాట్య నృత్య ప్రదర్శన**



**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** మాదాపూర్ లోని శిల్పారామంలో అల్ ఇండియా శారీ మేళ,బతుకమ్మ ముగింపు ఉత్సవం సందర్భంగా నారాయణి నాట్యాలాయ గురువు సంతోష్ కుమార్ తమంగ్ శిష్య బృందంచే ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, అలరిపు,గణేశా కౌతం, జతిస్వరం, శబ్దం,దశావతారం, కీర్తనం,కృతి, తిల్లాన,మంగళం అంశాలను అంకిత,పద్మ, భవ్య,హర్షిత,పియుషి, శరణ్య, రుచిత,వృందా, ఐశ్వర్య, సహస్ర, సిరిచందన,మిశ్క, పార్వతి, జనని,సోమా మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. సంజయ్ జోషి కథక్ నాట్య గురువులు రాజేంద్ర నియతి భరతనాట్యం గురువర్యులు, డాక్టర్ విజయపాల్ కూచిపూడి నాట్య గురువులు,డాక్టర్ ఆదిత్య కిరణ్ సంగీత గురువర్యులు ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు

# పేదల బతుకులు బాగు చేసిన జగన్

**శ్రీకాకుళం :** ఏపీలో పేదల బతుకులు బాగు చేసిన ఘనత సీఎం జగన్ దేనని వైసీపీ నేతలు ప్రశంసించారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా వైసీపీ 'సామాజిక సాధికార యాత్ర' పేరుతో చేపట్టిన బస్సు యాత్రం గురువారం ఇచ్ఛాపురం నుంచి ప్రారంభమైంది. మొత్తం 60 రోజుల పాటు మొత్తం 175 నియోజకవర్గాల్లో ఈ యాత్ర కొనసాగనుంది. ఈ యాత్రలో ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు బయలు దేరారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందిన సంక్షేమాన్ని నేతలు ప్రజలకు వివరించనున్నారు. మధ్యాహ్నం ఇచ్ఛాపురం బస్టాండులో సామాజిక సాధికార యాత్ర బహిరంగ సభ నిర్వహించనున్నారు.ఇచ్ఛాపురం నుంచి బస్సు యాత్ర ప్రారంభించడం సంతోషంగా ఉందని వైసీపీ నేతలు పేర్కొన్నారు. మంత్రులు బొత్స, మేరుగ నాగార్జున, పార్టీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు వి.కళావతి, గొర్లె కిరణ్ కుమార్, ఎమ్మెల్సీలు దువ్వాడ, వరుదు కల్యాణి పాల్గొన్నారు.'గత నాలుగున్నరేళ్లుగా వైసీపీ హయాంలో అందిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తాం. ఇచ్చిన హామీలను అమలు చేసిన ఏకైక నాయకుడు సీఎం జగన్. కేబినెట్ లోనూ సామాజిక న్యాయం చేశారు. వైసీపీకి ఓటు వేయని వారికీ సంక్షేమ పథకాలు అందించాం. అవినీతికి తావు లేకుండా ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందాయి. విద్యా రంగంలో సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టాం. నాడు - నేడుతో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. సీఎం జగన్ ఆలోచనలకు అనుగుణంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పని చేస్తున్నారు. పేదల బతుకులు బాగు చేసిన ఘనత సీఎం జగన్ దే' అని వైసీపీ నేతలు, మంత్రులు ప్రశంసించారు.అక్టోబర్ 26 నుంచి నవంబర్ 9 వరకూ మొదటి విడత సామాజిక సాధికార యాత్ర జరగనుంది. తొలి రోజు ఉత్తరాంధ్రలో ఇచ్ఛాపురం, దక్షిణ కోస్తాలో తెనాలి, రాయలసీమలోని శింగనమలలో యాత్రలు జరగనున్నాయి. మొదటి విడతలో 39 నియోజకవర్గాల్లో బస్సు యాత్ర కొనసాగనుంది. ఆయా ప్రాంతాల్లో వైసీపీ ముఖ్య నేతలు యాత్రలో పాల్గొంటారు. ఆయా నియోజకవర్గాల్లో ముందుగా ఎంపిక చేసిన సచివాలయాన్ని వైసీపీ నేతలు సందర్శిస్తారు. ఇక్కడే ఎమ్మెల్యేలు, రీజినల్ కోఆర్డినేటర్లు,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన ముఖ్య నాయకులు, స్థానికంగా ఎంపిక చేసిన 200 మందితో కలిసి సహపంక్తి భోజనం చేస్తారు. బస్సు యాత్ర జరిగే మార్గంలో ముందుగా నిర్ణయించిన చోట్ల ప్రజలతో మమేకమవుతారు. అదే రోజు సాయంత్రం అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో బహిరంగ సభ నిర్వహిస్తారు. ఆ సభలో బస్సు పై నుంచే నేతలు ప్రసంగిస్తారు. ప్రభుత్వ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తారు. వైసీపీ ప్రభుత్వం సామాజిక సాధికార యాత్రను బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్లాన్ చేసింది. అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఏ విధంగా ప్రాధాన్యత ఇచ్చిందో, ప్రజలకు వివరించడమే లక్ష్యంగా యాత్ర ఉంటుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పేదలకు - పెత్తందార్లకు మధ్యే యుద్ధమనే నినాదాన్ని బస్సు యాత్ర ద్వారా బలంగా తీసుకెళ్లాలని సీఎం జగన్ నేతలకు దిశానిర్దేశం చేశారు. దీంతో వైసీపీ నేతలు క్లాస్ వార్ స్లోగన్‌తో సభలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే లేదా సమన్వయకర్తల అధ్యక్షతన బస్సు యాత్ర జరగనుంది. ప్రతి బస్సులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు తప్పకుండా ఉండేలా ప్లాన్ చేశారు. మొదటి విడతలో నవంబర్ 9 వరకూ ఒక్కో రోజు 3 ప్రాంతాల్లో యాత్రలు సాగనున్నాయి.

## జేజెమ్మ గుడ్ బై ... కాంగ్రెస్ నేతలతో చర్చలు ?

**మహబూబ్ నగర్ :** తెలంగాణలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో, ఏ పార్టీలో చేరతారో రాజకీయ విశ్లేషకులు అంచనా వేయలేకపోతున్నారు. తలపండిన మేధావులు కూడా తెలంగాణలో రాజకీయాలపై అవగాహనకు రాలేకపోతున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు తెలంగాణ కాంగ్రెస్ కు బూస్ట్ ఇచ్చాయి. అనేక సర్వేలు కాంగ్రెస్ కు మెజార్టీ సీట్లు వస్తాయని అంచనా వేస్తున్నాయి. సర్వేల ఫలితమో, కర్ణాటక ఎన్నికల్లో గెలుపో కానీ, గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీకి జోష్ వచ్చింది. దీంతో హస్తం పార్టీని బీజేపీలో చేరిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్సీలు సొంతగూటికి చేరేందుకు తహతహలాడుతున్నారు. 2018 ఎన్నికల తర్వాత పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి డీకే అరుణ, మాజీ ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరారు. బీజేపీ జాతీయ పార్టీ అయినప్పటికీ ఎక్కువ కాలం కొనసాగేందుకు సీనియర్ నేతలు ఇష్టపడటం లేదు. తెలంగాణలో ఆ పార్టీ రోజురోజుకు దిగజారుతుండటంతో ఒక్కొక్కరుగా కమలం పార్టీని వీడుతున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఉందని ప్రజలు నమ్ముతుండటంతో సీనియర్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. బీజేపీలోనే కొనసాగితే తమకు రాజకీయ భవిష్యత్ ఉండదని భావించి రాం రాం చెప్పేస్తున్నారు. తాజాగా మాజీ మంత్రి డీకే అరుణ సైతం కాషాయ పార్టీకి గుడ్ బై చెప్పేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ నేతలతో పలు దఫాలుగా చర్చలు జరిపినట్లు సమాచారం. హస్తం పార్టీ నుంచి స్పష్టమైన హామీ రావడంతో ఘర్ వాపసీకి సిద్ధమైనట్లు తెలుస్తోంది. డీకే అరుణ పార్టీలో చేరితే మహబూబ్ నగర్ జిల్లాలో కాంగ్రెస్ కు ఎదురుండదని నేతలు భావిస్తున్నారు.మక్తల్ లేదా దేవరకద్ర నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు రెడీ అవుతున్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లో ఏదో ఒక సీటు ఇస్తే కాంగ్రెస్ లో వస్తానని చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. డీకే అరుణ డిమాండ్ కు కాంగ్రెస్ నుంచి సానుకూల స్పందన వచ్చిందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. గద్వాల నియోజకవర్గంలో 2004,2009,2014 ఎన్నికల్లో డీకే అరుణ విజయం సాధించారు. 2004 నుంచి వరుసగా మూడుసార్లు గెలిచిన అరుణ...రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి మంత్రి వర్గాల్లో పని చేశారు. మారిన రాజకీయ పరిస్థితులతో బీజేపీలో చేరారు. తాజాగా సొంతగూటికి చేరనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మాజీ ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీకి గుడ్ బై చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అది కూడా గజ్వేల్ తో పాటు మునుగోడు నుంచి పోటీకి సై అంటున్నారు. ఈ నెల 27న ఢిల్లీలో రాహుల్ గాంధీ సమక్షంలో ఆయన సొంత గూటికి చేరుకోనున్నారు. అవినీతిలో కూరుకుపోయిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించడమే తన లక్ష్యమని రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు. బీజేపీ మునుగోడుతో పాటు ఎల్బీ నగర్ సీటు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆయన పోటీ చేసేందుకు ససేమిరా అన్నారు. అనుచరులు, కార్యకర్తల సూచనల మేరకే నడుచుకుంటానని స్పష్టం చేశారు. ఆయన అనుచరులంతా కాంగ్రెస్ లో చేరాలన్న ఒత్తిడికి తలొగ్గారు. ఎట్టకేలకు కాంగ్రెస్ లో చేరుతున్నారు.

## అశోక్ గెహ్లాట్ కుమారుడికి

# ఈడీ సమన్లు

**జైపూర్ :** రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోట్ కుమారుడికి ఈడీ సమన్లు జారీ చేసింది. ఎగ్జామ్ పేపర్ లీక్ కేసులో భాగంగా రాజస్థాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ సింగ్ దొత్సరాఇంట్లో సోదాలు నిర్వహించింది. ఇప్పటికే ఈ కేసు అలజడి సృష్టించగా...ఇప్పుడు మరో కేసు వెలుగులోకి వచ్చిందిఫెమా నిబంధనల్ని ఉల్లంఘించినందుకు అశోక్ గహ్లోట్ కొడుకు వైభవ్‌కి సమన్లు ఇచ్చింది. నవంబర్ 25న రాజస్థాన్‌లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ రెండు కేసులూ రాజకీయాల్ని వేడెక్కించాయి. వైభవ్ గహ్లోట్ ప్రస్తుతం ంఎఅఅ సభ్యుడిగానే కాకుండా రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అక్టోబర్ 27న జైపూర్‌లో విచారణకు హాజరు కావాలని ఈడీ ఆదేశించింది. దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. ఇటీవలే కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్ మహిళలకు ఓ హామీ ఇచ్చింది. మళ్లీ అధికారంలోకి వస్తే ఏటా మహిళలకు రూ.10 వేల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించింది. ఈ ప్రకటన వచ్చిన రెండో రోజే వైభవ్ గహ్లోట్‌కి ఈడీ సమన్లు జారీ చేసింది. తాము అధికారంలోకి రామని బీజేపీకి అర్థమైందని, అందుకే ఈడీ దాడులు చేయిస్తోందని మండి పడుతోంది కాంగ్రెస్. వైభవ్ గహ్లోట్ కూడా ట్విటర్‌లో స్పందించారు. అంతకు ముందు రోజు రాజస్థాన్ మాజీ విద్యాశాఖ మంత్రి గోవింద్ సింగ్ దొత్సరా ఇంట్లో సోదాలు చేశారు. ఎగ్జామ్ పేపర్ లీక్ కేసులో మనీ లాండరింగ్‌కి పాల్పడినట్టు ఈడీ ఆరోపిస్తోంది. "ఇప్పటికే మీకు అర్థమైపోయుంటుంది. ఇఅ రోజూ రాజస్థాన్‌లో సోదాలు చేస్తోంది. బీజేపీకి మహిళల పట్ల ఏ మాత్రం గౌరవం లేదు.

మహిళలు, రైతుల సంక్షేమం ఆ పార్టీకి పట్టదు. కాంగ్రెస్ ఇచ్చే హామీలతో వాళ్లకు మేలు జరుగుతుందనే అక్కసుతోనే బీజేపీ ఇదంతా చేస్తోంది."రాజస్థాన్‌కి చెందిన ఎతీతిబినీని ఊనీబివశ్రీబ జీనిట ఖీవబనీతీబిబ,ఎజీతీటష్ట్రజీ ఇనిబివతీజూతీతిబవబ డైరెక్టర్‌ల ఇళ్లలోనూ సోదాలు జరిగాయి. జైపూర్, ఉదయ్‌పూర్, ముంబయి, ఢిల్లీలో ఈడీ సోదాలు నిర్వహించింది. కోటిన్నర నగదుని సీజ్ చేసింది. వైభవ్ గహ్లోట్‌తో పాటు రత్తన్ కాంత్ శర్మని కూడా విచారిస్తోంది. త్వరలోనే వైభవ్ గహ్లోట్ స్టేట్‌మెంట్‌ని రికార్డ్ చేయనుంది ఈడీ. దీనిపై రాజస్థాన్ మంత్రి ప్రతాప్ కచారివయస్ స్పందించారు. ఎన్నికలు జరిగిన ప్రతిసారీ ఇలాంటివి సహజమే అని అన్నారు."ఇదేం కొత్త కాదు. ఎన్నికల సమయంలో ఇలాంటివి జరుగుతూనే ఉంటాయి. మేమేమీ తప్పు చేయలేదు. అంతే కాదు. పేపర్ లీక్ కేసులో నిందితులను ఇప్పటికే జైలుకి పంపాం. రాజకీయ కక్ష సాధించడం సరికాదు. రాష్ట్రంలో బీజేపీ నేతలపై ఎప్పుడైనా మేం కక్ష సాధింపులు చేశామా..? బీజేపీ ఇలాంటి పనులు మానుకోవాలి"

– ప్రతాప్, కచారివయస్, రాజస్థాన్ మంత్రి

## మంగళవారంతో అజయ్‌భూపతి ఖాతాలో మరో హిట్?



దర్శకుడు అజయ్ భూపతి 'ఆర్ఎక్స్ 100' అనే సినిమాతో పరిచయం అయ్యాడు. అందులో కార్తికేయ, పాయల్ రాజపుట్ జంటగా నటించారు. ఆ సినిమా పెద్ద విజయం సాధించింది, విడుదలై ఐదేళ్లు అయింది. మొదటి సినిమా తోటే అందరి కళ్ళల్లో పడ్డ అజయ్ భూపతి రెండో సినిమా రావటానికి చాలా కాలం తీసుకున్నాడు. 'మహాసముద్రం'అనే సినిమా చేసాడు, శర్వానంద్, సిద్ధార్థ్ కథానాయకులు, కానీ సినిమా ఫ్లాప్ అయింది. మూడో సినిమా ఇప్పుడు 'మంగళవారం' విడుదలకి సిద్ధంగా వుంది. అజయ్ భూపతి ఒక సెన్సిబుల్ దర్శకుడు, మంచి సాంకేతికనిపుణుడు, టాలెంట్ వున్న దర్శకుడు, ఈ ఐదేళ్లలో మూడు సినిమాలే చేసిన అతనికి ఇప్పుడు ఒక మంచి బ్రేక్ కావాలి. అది ఈ 'మంగళవారం'తో మళ్ళీ కొడతాడు అని అంటున్నారు. ఎందుకంటే అజయ్ భూపతి 'మంగళవారం' సినిమా చేస్తున్నాడు, తీస్తున్నాడు అంటే అంతగా ఎవరూ పట్టించుకోలేదు, కానీ ఈ సినిమా టీజర్, పాట, ట్రైలర్ విడుదలయ్యాక, ఈ సినిమాలో విషయం వుంది అని అర్థం అవుతోంది. అందుకే 'మంగళవారం' గురించి అందరూ మాట్లాడుకుంటున్నారు. 'ఆర్ఎక్స్ 100' సినిమా ట్రైలర్ చూసి చాలామంది, సినిమా హిట్ అవుతుందని చెప్పారు, అలాగే ఈ 'మంగళవారం' ట్రైలర్ చూసి, ఈ సినిమా మంచి హిట్ అవుతుందని చెపుతున్నారు. ఇందులో మళ్ళీ పాయల్ రాజపుట్ కథానాయికగా నటిస్తోంది, అలాగే చాలామంది కొత్తవాళ్ళని తీసుకున్నాడు అజయ్. సినిమాలో విషయం వుండాలే కానీ, కొత్త, పాత ఎవరైనా ఒకటే. అయితే తెలుగు నటుల్ని చాలామందిని ఈ సినిమాతో పరిచయం చేస్తున్నాడు అజయ్ అని అంటున్నారు. ఈ సినిమా గురించి అజయ్ ట్రైలర్ విడుదల అప్పుడు చెప్పాడు. "ఇది ఒక డార్క్ థ్రిల్లర్ ఇది. డిఫరెంట్ జానర్ సినిమా తీశా. ఈ సినిమా గురించి అంతకు మించి ఏమీ చెప్పలేను. అందులోనూ ఈ తరహా విలేజ్ మరియు నేటివిటీతో కూడిన డార్క్ థ్రిల్లర్ తీయడం ఇంకా కష్టం. షూటింగ్ చేసేటప్పుడు ఎడిటింగ్, సౌండ్ మనసులో ఉండాలి. ఫుల్ స్క్రిప్ట్ పట్టుకుని షూటింగ్ చేయాలి. ఎవరూ టచ్ చేయని పాయింట్ టచ్ చేశా," అని చెప్పాడు అజయ్ సినిమా గురించి. ఈ సినిమాకి ఆ టైటిల్ ఎందుకు పెట్టాడో కూడా వివరణ ఇచ్చాడు అజయ్. 'మంగళవారం' టైటిల్ వెనుక కారణం ఉంది. అది సినిమా చూస్తే తెలుస్తుంది. దేవతలకు ఇష్టమైన రోజు మంగళవారం. దానిని జయవారం అని కూడా అంటారు. ఎవరో కొందరు పిచ్చ పిచ్చ సామెతలు చెబుతారు. వాటిని పట్టించుకోవద్దు అని చెప్పాడు అజయ్. ప్రముఖ వ్యాపార వేత్త నిమ్మగడ్డ ప్రసాద్ కుమార్తె స్వాతి రెడ్డి ఈ సినిమాకి నిర్మాత. ఈ సినిమాలో మహిళలకు సంబంధించిన పాయింట్ ఒకటి టచ్ చేశాం. అది నచ్చి స్వాతి సినిమా చేస్తానని అన్నారని చెప్పాడు అజయ్. షూటింగ్ అంతా అవుటాఫ్ హైదరాబాద్ చేశా. ఇప్పుడు ఈ ట్రైలర్ చూసి ఈ సినిమా వ్యాపారం కూడా చాలా డిమాండ్ వుంది. ఆంధ్ర, సీడెడ్, నిజాం ఏరియా హక్కుల కోసం చాలామంది పోటీ పడుతున్నట్టుగా పరిశ్రమలో టాక్ నడుస్తోంది. ఆంధ్ర, సీడెడ్ ఏరియా హక్కులు అప్పుడే తీసేసుకున్నారని కూడా టాక్ నడుస్తోంది.

## రెండో వివాహం చేసుకోబోతున్న
# అమలాపాల్
## - వరుడు ఎవరో తెలుసా?



అమల పాల్ దక్షిణాదిన బిజీగా వున్న నటీమణుల్లో ఒకరు, సాంఘీక మాధ్యమంలో కూడా పోస్టులు పెడుతూ అభిమానులతో చాలా విషయాలు పంచుకుంటూ వుంటారు. తెలుగులో అల్లు అర్జున్, రామ్ చరణ్ పక్కన నటించిన అమల పాల్ తెలుగు ప్రేక్షకులకి కూడా బాగా పరిచయస్తురాలు. తెలుగులో రామ్ చరణ్ పక్కన నటించిన సినిమా 'నాయక్' అమలా పాల్ కి బ్రేక్ ఇచ్చింది. తెలుగులో తరువాత కొన్ని సినిమాలే మాత్రమే చేశారు అమల పాల్. అలాగే ఒక వెబ్ సిరీస్ 'కుడి ఎడమైనతే' లో కూడా నటించారు ఆమె. దర్శకుడు ఎఎల్ విజయ్ 'దైవ తిరుమగళ్' అనే సినిమాలో, అనుష్క శెట్టితో పాటు అమల పాల్‌ని కూడా తీసుకున్నాడు. అప్పుడే దర్శకుడు విజయ్, అమల ప్రేమలో పడ్డారు. కొన్నేళ్ల తరువాత 2014, జూన్ 12న పెళ్లి కూడా చేసుకున్నారు. అయితే రెండేళ్ల తరువాత ఇద్దరూ విడాకులు తీసుకున్నారు. విజయ్ తల్లిదండ్రులు, అమల పాల్‌ని సినిమాల్లో నటించవద్దు అని ఒక షరతు పెట్టడంతో, అమల అందుకు ఒప్పుకోకపోవటంతో 2017లో విడాకులు తీసుకోవటం జరిగింది అని అప్పట్లో అనుకున్నారు. అమల తరువాత వార్తల్లో ఉంటూ వస్తోంది. అప్పట్లో ఒక ఖరీదైన కారు కొన్నప్పుడు, పన్ను సరిగ్గా కట్టలేదని అమల పాల్‌ను అరెస్టు చేశారు అన్న వార్తలు బాగా వచ్చాయి. అందులో ఎంత నిజం ఉందొ తెలీదు కానీ, ఆ తరువాత ఆ కేసును కొట్టేశారు కూడా. అలాగే వేరే వేరే కారణాల వలన ఆమె వార్తల్లో ఉంటూ వస్తోంది. ఇప్పుడు మళ్ళీ వార్తల్లో వుంది అమల. ఈసారి ఎందుకంటే తన రెండో వివాహం గురించి అమల పాల్ స్వయంగా తన సాంఘీక మాధ్యమంలో షేర్ చేసింది. అయితే అబ్బాయి పేరు మాత్రం జె దేశాయ్ అని అర్థం అవుతోంది, కానీ అతను ఎప్పటి నుండి అమలకి తెలుసు, వీళ్ళ ప్రేమ వ్యవహారం ఎప్పుడు మొదలైంది అనే విషయం మాత్రం తెలియదు అని అంటున్నారు. అమల పాల్ పుట్టినరోజు సందర్భంగా ఒక పబ్ లో దేశాయ్, అమల పాల్‌కి ప్రపోజ్ చెయ్యగా ఆమె 'ఎస్' అని చెప్పింది. ఈ వీడియో ఇప్పుడు సాంఘీక మాధ్యమంలో వైరల్ అవుతోంది. ఈ విషయాన్ని అమల, దేశాయ్ ఇద్దరూ తమ తమ ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేసి అభిమానులతో పంచుకున్నారు. అయితే వివాహం ఎప్పుడు జరగబోయేది ఇంకా తెలియలేదు, కానీ అమల పాల రెండో వివాహం దేశాయ్ అనే అబ్బాయితో మాత్రం జరగబోతోంది అని తెలుస్తోంది. అందరూ ఇప్పుడు ఈ అబ్బాయి ఎవరా అని ఆరా తీస్తున్నారు, గూగుల్ చేస్తున్నారు.

## చాలా ఏళ్ల తరువాత ఇండియా ప్రియాంక చోప్రా



గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ఇండియాలో పరిచయం అక్కర్లేని పేరు ఇది. బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌లలో ఒకరైన ప్రియాంక.. ప్రస్తుతం హాలీవుడ్‌లో బిజీబిజీగా గడుపుతోంది. ఇక హాలీవుడ్ సింగర్ నిక్ జొనాస్‌తో పెండ్లి తర్వాత లాస్ఏంజెల్స్‌లో స్థిరపడిన ఆమె అప్పుడప్పుడు ఇండియాకి వచ్చి వెళ్తుంటారు. అయితే ప్రియాంక చోప్రా ఈ మధ్య ఇండియా వచ్చి చాలా రోజులు అవుతుంది. రీసెంట్‌గా తన కజిన్ పరిణీతి చోప్రా వివాహానికి కూడా ప్రియాంక హాజరు కాలేదు. ఇదిలా ఉంటే.. తాను ఇండియా వస్తున్నట్లు అభిమానులకు సాలిడ్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో తెలుపుతూ ఇక ఆగలేను.. 'వన్ మినిట్ హోగయా ముంబై' అంటూ ప్రియాంక చోప్రా రాసుకోచ్చింది. దీనితో పాటు పాస్‌పోర్ట్‌ను ఫోటో తీసి పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. అక్టోబర్ 27 నుంచి ముంబైలో జియో మామి ఫిల్మ్ ఫెస్టివల్ జరుగనున్న విషయం తెలిసిందే.

అయితే ఈ ఫెస్టివల్‌కు ప్రియాంక చోప్రా అధ్యక్షత వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఇందులో భాగంగానే ప్రియాంక ఇండియాకు వస్తున్నట్లు తెలుస్తుంది. ప్రియాంక చోప్రా 2012లో 'ఇన్ మై సిటీ'తో హాలీవుడ్ సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టింది. ఈ పాట హిట్టవ్వడంతో ప్రియాంకకు ప్రశంసలు వెల్లువెత్తాయి. ఆ తర్వాత వరుసగా అవకాశాలు క్యూ కట్టాయి. 2013లో అమెరికన్ రాపర్ పిట్‌బుల్‌తో కలిసి 'ఎక్సోటిక్', 2014లో 'ఐకాంట్ మేక్ యు లవ్ మి' అనే పాటలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక 2015లో వచ్చిన హాలీవుడ్ టీవీ సిరీస్ క్వాంటికోతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది.

అదే సమయంలో వయసులో తనకంటే పదేండ్లు చిన్నవాడైన ప్రముఖ పాప్ సింగర్ నిక్ జొనాస్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త ప్రేమకు దారి తీయడంతో కొన్నేళ్ల డేటింగ్ అనంతరం కుటుంబ సభ్యుల అంగీకారంతో 2018లో ఈ జంట ఒక్కటయ్యారు. అనంతరం 2022 ఏడాదిలో సరోగసి ద్వారా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. వివాహమైన తర్వాత నుంచి ఆమె తన భర్త నిక్‌తో కలిసి లాస్ఏంజెల్స్‌లోనే ఉంటోంది. పలుహాలీవుడ్ చిత్రాల్లో నటిస్తూనే బాలీవుడ్ సినిమాలు నిర్మిస్తోంది.

## మరోసారి క్రేజీ పాన్ ఇండియా కాంబినేషన్

మరోసారి పాన్ ఇండియా కాంబినేషన్ తెరపైకి రానుంది. 2020లో ఉత్తమ చిత్రంగా నేషనల్ అవార్డు దక్కించుకున్న తమిళ చిత్రం సురారైపొట్రు (తెలుగులో అకాశమేహద్దు) దేశ వ్యాప్తంగా మంచి జనాదరణ పొందిన విషయం తెలిసిందే. ఇందులో సూర్యా, అపర్ణ బాలమురళి ప్రధాన పాత్రలు పోషించగా జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీతం అందించారు, సుధ కొంగర దర్శకత్వం వహించారు. ఇప్పుడు మళ్లీ మూడు సంవత్సరాల తర్వాతా దాదాపు అదే కాంబినేషనలో రెండో సినిమా సూర్యా 43 కోసం వారంతా చేతులు కలుపుతున్నారు. ఆ సినిమాలో నటించిన అపర్ణ బాలమురళి మినహ మిగతా వారంతా ఈ చిత్రానికి పని చేయనున్నారు. ఈ రోజు సాయంత్రం మేకర్స్ చిత్ర విశేషాలను అధికారికంగా ప్రకటించనున్నారు.

అయితే పాన్ ఇండియాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో నటించబోయే తారల లిస్టు కూడా రోజురోజుకు పెరుగుతూ వస్తున్నది. అందుతున్న సమాచారం ప్రకారం మళయాళ స్టార్స్ దుల్హార్ సల్మాన్ , నజిరియా నజిమ్, బాలీవుడ్ యాక్టర్ మన హైదరబాదీ విజయ్ వర్మ ముఖ్య భూమికలు పోషించనున్నారు. జీవీ ప్రకాశ్ సంగీతం అందిచనున్నాడు. కాగా ఈ సినిమా 1967లో తమిళనాట జరిగిన హిందీ మూమెంట్, ఆ సమయంలో తమిళనాడు పరిస్థితుల అధారంగా నిజ జీవిత కథతో తెరకెక్కిస్తున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటికే సురారై పొట్రు సినిమాలో భారతదేశంలో మొదటిసారిగా అతి తక్కువ డబ్బుతో ఎయిర్ డెక్కన్ విమాన సర్వీసులు అందించిన జీఆర్ గోపినాథ్ బయోపిక్ తెరకెక్కించిన సుధ కొంగర మరోమారు ట్రూ ఈవెంట్స్‌తో సూర్యా వంటి పెద్ద స్టార్‌తో సినిమా చేయడం సర్వత్రా ఆసక్తి రేపుతున్నది.

## గ్రాండ్‌గా వెంకటేష్ రెండో కూతురు
# హవ్యవాహిని నిశ్చితార్ధ వేడుకలు



టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్ రెండో కూతురు హవ్యవాహిని నిశ్చితార్థ వేడుకలు విజయవాడలో ఘనంగా జరిగాయి. విజయవాడకు చెందిన డాక్టర్ ఫ్యామిలీతో వెంకటేష్ వియ్యం అందుకున్నట్లు తెలుస్తుంది. కాగా.. హవ్యవాహిని నిశ్చితార్థ వేడుకలకు సంబంధించిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇక ఈ వేడుకల్లో మెగాస్టార్ చిరంజీవి, సూపర్‌స్టార్ మహేశ్‌బాబు, నాగ చైతన్య, దగ్గుబాటి రానా, సహా పలువురు రాజకీయ సినీ ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వెంకటేష్‌కు నలుగురు సంతానం. అందులో ముగ్గురు అమ్మాయిలు. చివరిగా కుమారుడు అర్జున్ జన్మించాడు. పెద్ద కుమార్తె ఆశ్రిత వివాహం నాలుగేళ్ల క్రితం 2019లో జరిగింది.

## ఇంతకీ ఆ డైలాగ్ ఎంటి అంటే.. ఐరనే వంచాలా ఏంటి?.



గత పదేండ్లలో తెలుగు ఇండస్ట్రీలోకి దూసుకొచ్చిన బాణం విజయ్ దేవరకొండ. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి స్టార్ హీరో అయిపోయాడు రౌడీ బాయ్. హిట్టు ఫ్లాపులతో పనిలేని ఇమేజ్ సొంతం చేసుకున్నాడు. ఇక రీసెంట్‌గా ఖుషీ ఇచ్చిన జోష్‌తో 'ఫ్యామిలీ స్టార్' అనే సినిమా చేస్తున్నాడు. పరశురామ్ దర్శకత్వంలో వస్తున్న ఈ మూవీలో సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుంది. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ టీజర్‌లో విజయ్ చెప్పిన ఒక డైలాగ్ సోషల్ మీడియాలో తెగ ఫేమస్ అవుతుంది. ఇంతకీ ఆ డైలాగ్ ఎంటి అంటే.. ఐరనే వంచాలా ఏంటి?. ఈ టీజర్‌లో 'లైన్లో నిలబడి ఉల్లిపాయలు తేవడాలు, టైమ్‌కి లేచి పిల్లల్ని రెడీ చేసి స్కూల్‌కి పంపించడాలు అనుకున్నావా మగతనం అంటే'.. అని విలన్ ఎగతాళిగా అంటాడు.. దీనికి విజయ్ దేవరకొండ సమాధానమిస్తూ.. 'భలే మాట్లాడతారన్నా మీరంతా.. ఉల్లిపాయలు కొంటే ఆడు మనిషికాదా.. పిల్లల్ని రెడీ చేస్తే ఆడు మగాడు కాదా.. ఐరెన్ వంచాలా ఏంటి? అని కూల్‌గా చెబుతాడు. దీంతో ఈ డైలాగ్ నెటిజన్లకు తెగ నచ్చేసింది. అందరూ ట్విట్టర్‌లో ఐరనే వంచాలా ఏంటి? అంటూ తెగ ట్రెండ్ చేస్తున్నారు. ఇక దీనికి సంబధించిన పోస్టులను మీరు చూసేయండి.

## నిండు మనస్సుతో క్షమాపణలు
# అడుగుతున్నా : సుమ



యాంకర్ సుమ ఈ పేరు తెలియని వారు ఉండరు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకూ సుమ ఎవరు..? అని అడగ్గా టక్కున చెప్పేస్తారు. సుమ కేరళ కుట్టి అయినప్పటికీ తెలుగులో గడగడా మాట్లాడుతూ.. ప్రేక్షకుల్ని కట్టిపడేస్తుంటుంది. ఏ సినిమా ఈవెంట్, షో అయినా వ్యాఖ్యాతగా సుమ ఉండాల్సిందే. కొందరు దర్శక నిర్మాతలు సుమ డేట్స్ కోసం తమ ఈవెంట్స్‌ను కూడా పోస్ట్ పోన్ చేసుకుంటుంటారు. అంతటి గుర్తింపు తెచ్చుకున్న సుమ.. తాజాగా మీడియాను క్షమాపణలు కోరింది. పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా తెరకెక్కుతున్న సినిమా 'ఆదికేశవ'. ఈ సినిమాలోని 'లీలమ్మో' పాట విడుదల వేడుకను చిత్ర బృందం హైదాబాద్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేశారు. ఈ ఈవెంట్‌కు సుమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మీడియాపై నోరు పారేసుకున్నారు. 'మీడియా వారు స్నాక్స్‌ను భోజనంలా తింటున్నారు' అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని ఓ విలేకరు సీరియస్‌గా తీసుకున్నారు. మీడియా వారిని అలా అనకుండా ఉండాల్సింది అని సుమ ముందే తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీంతో సుమ స్పందిస్తూ.. 'మీడియా వారంతా నాతో చాలాకాలంగా కలిసి ప్రయాణిస్తున్నారు. ఆ చనువుతోనే అలా అన్నాను' అని సమాధానమిచ్చారు. ఆ తర్వాత 'మీరు స్నాక్స్‌ను స్నాక్స్‌లానే తిన్నారు.. ఓకేనా' అంటూ సదరు విలేకరుని కూల్ చేసే ప్రయత్నం చేశారు. దీంతో ఆతడు మరోసారి అసహనానికి గురయ్యారు. 'ఇదే వద్దనేని. మీ యాంకరింగ్ అందరికీ ఇష్టమే. మాకు కూడా నచ్చుతుంది. అయితే, మీడియా విషయంలో ఇలాంటివి వద్దు' అంటూ ఘాటుగా సమాధానమిచ్చారు. వెంటనే సుమ అక్కడే విలేకరులకు క్షమాపణలు చెప్పారు. ఇప్పుడు తాజాగా ఓ వీడియో రిలీజ్ చేశారు. 'మీడియా మిత్రులందరికీ నమస్కారం. ఈ రోజు నేనొక ఈవెంట్‌లో చేసిన వ్యాఖ్యలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టాయని నాకు అర్థమవుతోంది. నిండు మనసుతో క్షమాపణ కోరుతున్నా. మీరెంత కష్టపడి పనిచేస్తారో నాకు తెలుసు. మీరు, నేను కలిసి కొన్నేళ్ల నుంచి ప్రయాణిస్తున్నాం.

# మల్కాజిగిరి సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలే ముద్దు

- అవినీతి అధికారులం మేమున్నాం, అక్రమ నిర్మాణాలు కట్టుకోవచ్చు
- టౌన్ ప్లానింగ్ ఏసిపి కనుసైగల్లో జోరుగా నిర్మాణాలు
- పత్రికలో కథనాలు వచ్చిన చర్యలు తీసుకోలేని ఎసిపి శ్రీనివాస్ యాదవ్
- నోటీసులు ఇవ్వరు, కూల్చివేతలు చేయరు,
- లంచాలు తీసుకున్నారా.? మౌనం వహిస్తున్నారు
- అక్రమ నిర్మాణాలపై స్థానికులు ఫిర్యాదు చేసిన ఏసీపి పట్టించుకోరా.?







మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) అవినీతిని కట్టడి చేయాలన్న చిత్తశుద్ధి జిహెచ్ఎంసి ఉన్నత అధికారులకు, కమిషనర్ కు లేదని ప్రజలు బహటంగానే విమర్శిస్తున్నారు.మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయని అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతుంటే టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస్ యాదవ్ చర్యలు తీసుకోకుండా అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతూ లంచాలు తీసుకొని దినపత్రికల్లో అక్రమ నిర్మాణాలపై కథనాలు వచ్చిన స్పందించకపోవడం చూస్తుంటే ఇంత అవినీతి జరిగిన ఉన్నత అధికారులు నిద్రపోతున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణదారులతో అధికారులు చేతులు కలిపారా.? అన్న సందేహం కలుగుతోంది. ఎన్నో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న వీరికి కనబడుట లేవా.? టౌన్ ప్లానింగ్ అధికారులకు అక్రమ నిర్మాణాలే ముద్దా.? ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న ఎందుకని చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఉన్నతాధికారులకు ట్విట్టర్లో ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించకపోవడం చూస్తుంటే అక్రమ నిర్మాణదారులు అధికారులను ఎలా ప్రసన్నం చేసుకున్నారో ఇట్టే అర్థమవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సికింద్రాబాద్ జోన్ పరిధిలో మల్కాజిగిరి సర్కిల్ నందు అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస్ యాదవ్ కు ప్రత్యేక చట్టం ద్వారా వీరికి అనుమతులు కేటాయించారా.? గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోనిపక్కింటి నెంబర్ 19-44 వద్ద అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే ఏసిపి దాదాపు లక్షలలో లంచాలు తీసుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అందుకోసమే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇలా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడం మల్కాజిగిరి సర్కిల్ ఏసీపికి వెన్నతో పెట్టిన విద్యగా మారిందన్నారు. డిప్యూటీ సిపి విజిలెన్స్ అధికారులు సైతం మేనేజ్ చేస్తున్నారని వాళ్లు కూడా చర్యలు తీసుకోకుండా టౌన్ ప్లానింగ్ ఏసీపీ లతో చేతులు కలిపి విజిలెన్స్ అధికారులు చర్యలు తీసుకోకుండా అమ్ముడు పోతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ ఏసిపి పై చర్యలు తీసుకోవడం లేదంటే మొత్తంగా వీరి మధ్యలో రహస్య ఒప్పందాలు జరుగుతున్నాయో.? అర్థమవుతుందని ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని ఉన్నతాధికారులు, ఏసిపి, సెక్షన్ ఆఫీసర్, చైన్ మెన్ లు జేబులో నింపుకొని భారీగా ఆస్తులు కూడా పెడుతున్న వీరిపై ఏసీబీ అధికారులు ఎందుకు నిఘా పెట్టడం లేదని ప్రభుత్వ విధుల్లో చేరినప్పుడు వీరి ఆస్తి ఎంత ఇప్పుడు వీరి ఆస్తి ఎంత.? అధికారులు టౌన్ ప్లానింగ్ ఏసిపి పై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ గ్రేటర్ హైదరాబాదులో ఉన్న అక్రమాలకు అవినీతికి పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారుల పై ఎలా స్పందిస్తారో చూడాలి.

### చర్యలు లేవు లంచాలు తీసుకున్నారా.?

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఇప్పటివరకు ఏసీపి శ్రీనివాస్ యాదవ్ చర్యలు తీసుకోలేదంటే ఎంత భారీగా లంచాలు తీసుకున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇదే కాదు సర్కిల్ పరిధిలో ఒక్క అక్రమ నిర్మాణం పై కూడా చర్యలు తీసుకోలేదు ఓన్లీ లంచాలే తీసుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై పూర్తిస్థాయిలో ఏసీబీ విచారణ చేపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# అంగట్లో దళితబంధు

- లక్షల వసూళ్ల వెనక హస్తం ఎవరిది.?
- పేరు దళితులది.. జేబులు నింపుకునేది బిఆర్ఎస్ లీడరా.?
- అమాయక దళితులను మోసం చేయడానికే వలపన్నాడా.?




జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) భద్రాద్రిజిల్లా జూలూరుపాడు మండలంలో దళిత బంధు వ్యవహారం చర్చనీయాంశంగా మారింది? దళిత బంధు స్కీం ఇప్పిస్తానంటూ జూలూరుపాడు మండలానికి చెందిన ఓ బీఆర్ఎస్ లీడర్ కొంతమంది నుంచి రూ. లక్షల్లో డబ్బులు వసూలుచేశాడు. దళితులకు నమ్మకం కలిగించడానికి ఏకంగా బాండ్ పేపర్ కూడా రాసిచ్చాడు ఇంతటి సాహసం వెనక హస్తం ఎవరిది? లేక దళిత బంధు పేరుతో అమాయక దళితులను మోసం చేయడానికి వలపన్నాడా అని మండలంలోని దళితులు చర్చించుకుంటున్నారు, తెలంగాణ సర్కారు రాష్ట్రంలోని నిరుపేద దళితులకు దళితబంధు పేరుతో రూ.10 లక్షల మేర ఆర్థిక సాయాన్ని అందించి వారి కుటుంబాలకు చేయూతనివ్వాలనుకుంది, ఈ పథకంలో లబ్దిదారులుగా చేరేలా అమాయక దళితులను ఆశల పల్లకీలో ఎక్కించి అప్పులు చేసి ఈ నాయకుడికే ముట్టజెప్పడం వెనక అసలు రహస్యం ఏమిటి? అని దళితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు దళిత బంధు యూనిట్ల మంజూరు కోసం దళితుల వద్ద లక్షలు వసూలు చేసిన నాయకుడి వెనక హస్తం ఎవరన్నదానిపై హైహీట్ రాజకీయం నడుస్తోంది. బాండ్ పేపర్ సైతం దర్జాగా రాసిచ్చే ధైర్యం వెనక కారణం ఎవరని ప్రజలు చర్చించుకుంటున్నారు. దళిత బంధు ఇప్పిస్తానంటూ వెంగన్నపాలెం గ్రామానికి చెందిన నల్లగట్ల రాము, నల్లగట్ల జమలయ్య వద్ద నుండి సుమారు మూడు లక్షల 30 వేల రూపాయలు తీసుకొని సంవత్సరం కావస్తున్నా పథకం రాకపోగా, నేటికీ తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వడం లేదన ఆ నాయకుడి కారు తాళాలు తీసుకొని తమవద్ద ఉంచుకున్నట్టు, డబ్బులు తిరిగి ఇచ్చి కారు తీసుకువెళ్లాలని. దళితులు చెప్పడంతో మండలంలోని నాయకత్వం ఒక్కసారిగా ఉలిక్కిపడింది అమాయక దళితుల వద్ద దళితబంధు మంజూరు పేరుతో లక్షల రూపాయలు వసూలు చేసిన నాయకుడు వెనకాల బలమైన శక్తులేమైనా ఉన్నాయా, అని ప్రజలు గుసగుసలాడుతున్నారు..

# మీడియా అంటే బండారి లక్ష్మారెడ్డికి చిన్న చూపా.?



- ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించెనా.?
- మీడియాను లెక్క చేయని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు
- టికెట్టు రాకముందుకు ప్రజాసేవ, వచ్చిన తర్వాత ఎవరిని లెక్క చేయని వైనం
- నాయకులు కార్యకర్తలు జై కొట్టినంత మాత్రాన, ప్రజలు ఓటు వేసేనా.?

(ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో)




ఉప్పల్ నియోజకవర్గం రాజకీయాలు గందరగోళంగా మారాయి. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బండారి లక్ష్మారెడ్డిని అధిష్టానం ప్రకటించినప్పటి నుంచి గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించవలసిందిగా నియోజకవర్గ కార్యకర్తలను యువకులను కాకా పట్టే పనిలో ఉన్నారని అయితే ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పూర్తి వ్యతిరేకంగా ఉన్నారు అలాంటప్పుడు బి ఎల్ ఆర్ గెలుపు జరిగేనా.? టికెట్టు వచ్చిన తర్వాత బి ఎల్ ఆర్ ప్రవర్తనలో పూర్తిగా మార్పు వచ్చిందని ఎవరిని లెక్క చేయడం లేదని చివరికి మీడియాని కూడా లెక్కచేయకుండా ప్రవర్తిస్తున్నారని పెద్ద పత్రికలు చిన్న పత్రికలంటూ వ్యత్యాసాన్ని చూపిస్తూ యూట్యూబ్ ఛానల్ ను సైతం పక్కన పెట్టేసి పెద్ద పత్రికలంటూ కొన్ని పత్రికలకు బండారి లక్ష్మారెడ్డి వత్తాసు పలకడం చర్చనీయాంశంగా మారింది. టికెట్టు రావడంతోనే బి ఎల్ ఆర్ మీడియాను పక్కన పెట్టేసి కొన్ని పత్రికలను ప్రోత్సహిస్తున్నాడని మరి చిన్న పత్రికలు బి ఎల్ అర్ చేసే సేవా కార్యక్రమాలు పార్టీ కార్యక్రమాల గురించి అధికంగా ప్రచారం చేశారు టికెట్టు రాగానే అది మరింతగా

చిన్నగా మారాయా బి ఎల్ ఆర్ టెస్ట్ ద్వారా గతంలో సేవ చేసినప్పుడు ఈ చిన్న పత్రికలే ఆయన సేవా కార్యక్రమాలను ప్రతి రోజు రాసి ఆయనను ఇంతలా ప్రోత్సహించిన ఇప్పుడు వాటినే లెక్క చేయకపోవడం ఆయన మనస్తత్వానికి నిదర్శనమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బి ఎల్ ఆర్ తీరుపై కొంతమంది పత్రిక విలేకరులు అసహనాన్ని గురవుతున్నారని అన్ని పత్రికలు ఒకే విధంగా చూడాలని అలా కాకుండా కొన్ని పత్రికలకే వత్తాసు పలకడం మంచిది కాదని అలా చేయడం వల్ల మొదటికే మోసం వస్తుందని అందరినీ కలుపుకొని పోతే బాగుంటుందని కొంతమంది రిపోర్టర్లు సూచిస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు అతి ఉత్సాహంతో మీడియాను పక్కకు పెడుతున్నారని అలాంటి వారిని పత్రికలు టీవీ ఛానళ్లు ప్రోత్సహించవద్దని ఎన్నికల ముందు కొంతమంది నాయకుల తీరు కాళ్లు పట్టుకునే విధంగా ఉంటుందని గెలిచిన తర్వాత ఓట్లేసిన వారి గళ్ళ పట్టే విధంగా వ్యవహరిస్తారని ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఓటు వేయాలని మీడియా ప్రతినిధులు సూచిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ టికెట్ ప్రకటించక ముందు బి ఎల్ ఆర్ ట్రస్ట్ పేరు మీద ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించి తనకు తోచిన సహాయాన్ని చేస్తూ అందర్నీ కలుపుకొని పోయే బిఎల్ఆర్ అధిష్టానం టికెట్ ప్రకటించాక కొందరిని మాత్రమే కలుపుకొని పోతూ మరికొందరిని దూరం పెట్టడం జరుగుతుందని కార్యకర్తలు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీలో టికెట్టు రాలేదన్న ఆవేదనతో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు తప్ప బి ఎల్ ఆర్ పై ప్రేమతో కాదని వీళ్లు చేరినంత మాత్రాన ప్రజలు ఓట్లు వేస్తారు అనుకోవడం భ్రమ అని కార్యకర్తలు పేర్కొంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ పాలనలో ఉప్పల్ నియోజకవర్గం అసలే అభివృద్ధికి నోచుకోలేదు మరి తిరిగి ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తారా.?

# బీజేపీ అధికారంలోకి వస్తే వారికి రైతుబంధు రద్దు

## ఈటల రాజేందర్ కీలక ప్రకటన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** బీజేపీ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రైతుబంధుపై కీలక ప్రకటన చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే వందల ఎకరాలు ఉన్నవారికి, ఆదాయపు పన్ను కట్టే వారికి రైతు బంధు ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విజయశంఖారావంలో ఆయన రైతుబంధుపై ప్రకటన చేశారు. ప్రస్తుతం 150 ఎకరాలు ఉన్నవారికి కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు ఇస్తున్నారని, అంటే అలాంటి రైతులకు ఏడాదికి దాదాపు రూ.15 లక్షలు ఈ పథకం ద్వారా వస్తున్నాయన్నారు. అయితే బీజేపీ అధికారంలోకి వస్తే మాత్రం కేవలం పేద రైతులకు మాత్రమే రైతుబంధు ఇస్తామని ప్రకటించారు.

వందల ఎకరాల్లో వ్యవసాయం చేసే ధనిక రైతులకు, ఆదాయపు పన్ను కట్టేవారికి రైతుబంధును ఇవ్వమన్నారు. తాము అధికారంలోకి రాగానే వారికి ఈ పెట్టుబడి సాయాన్ని బంద్ చేస్తామన్నారు. కాగా, ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం కూడా పెట్టుబడి సాయం కింద 5 ఎకరాల లోపు ఉన్న రైతులకు మాత్రమే పీఎం కిసాన్ యోజన ఇస్తోంది. పెద్ద మొత్తంలో భూములు ఉన్నవారికి ఇవ్వడం లేదు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588